ONE click
ePaper
www.shanmukhavelugu.com

RNI : APTEL / 2023 / 89152

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
PL.NO.IR/RNP/SV/26/2026

సంపుటి : 03 సంచిక : 217
మంగళవారం 18 ఆగస్టు 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.

## అది నేరమా?.. టీచర్ల సస్పెన్షన్‌పై వైఎస్ జగన్ ఫైర్!

టెట్ నుంచి మినహాయింపు కోరిన ఐదుగురు టీచర్లను సస్పెండ్ చేశారన్న జగన్

చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం

ఇది కక్ష సాధింపు చర్యేనని సోషల్ మీడియాలో విమర్శలు

సస్పెన్షన్లు ఎత్తివేసి క్షమాపణ చెప్పాలని డిమాండ్

టీచర్లకు న్యాయపరంగా అండగా ఉంటామని హామీ



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 17)

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నుంచి మినహాయింపు కోరుతూ కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులను కలిసిన ఐదుగురు టీచర్లను సస్పెండ్ చేశారంటూ వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి

## భాజపా జాతీయ ఉపాధ్యక్షురాలిగా పురందేశ్వరి.. కాషాయ దళం కొత్త టీమ్ ఇదే



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 17)

భాజపా నూతన జాతీయ కార్యవర్గాన్ని ప్రకటించింది. 13 మంది జాతీయ ఉపాధ్యక్షులతో పాటు వివిధ పదవులకు ఎంపికైన వారి జాబితాను ప్రకటించింది. భాజపా జాతీయ ఉపాధ్యక్షుల జాబితా లో కేంద్ర మాజీ మంత్రి, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ➤2లో



## ఆ ఉగ్ర నెట్‌వర్క్‌ను భూస్థాపితం చేశాం: అమిత్ షా

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, ఆగస్టు 17)

ఐఎస్ఐ మద్దతు కలిగిన షహజాద్ భట్టీ నెట్‌వర్క్ అనే ఉగ్రవాద గ్రూప్‌ను నాశనం చేసినట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా(గూఎత్ ఒష్టుప్త) ప్రకటించారు. స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే.. ఆ గ్రూప్‌నకు చెందిన 200 మందికిపైగా సభ్యుల్ని అరెస్టు చేసినట్లు 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. తద్వారా దాని విధ్వంసకర దాడుల ప్రణాళికలను భగ్నం చేసినట్లు తెలిపారు. ఉగ్రవాదం విషయంలో భారత్ కఠిన వైఖరికి ఇదొక ఉదాహరణ అని పేర్కొన్నారు."షహజాద్ భట్టీ నెట్‌వర్క్‌కు అనేక ఉగ్ర కార్యకలాపాల్లో ప్రమేయం ఉంది.

ఈ క్రమంలోనే భారత భద్రతా దళాలు ఇటీవల 14 రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో సమన్వయంతో కూడిన ఆపరేషన్‌లు నిర్వహించాయి. 200 మందికిపైగా ఆపరేటివ్‌లను అరెస్టు చేసి.. భట్టీ నెట్‌వర్క్‌ను నాశనం చేశాయి. ఐఎస్ఐ నిధులతో నడిచే ఈ గ్రూప్ నుంచి ఐఈడీలు, పాకిస్థాన్ ఆయుధ ఫ్యాక్టరీ గుర్తులున్న గ్రెనేడ్లు, పిస్టళ్లు, తూటాలు, గూఢచర్యం కోసం ఉపయోగించిన సీసీటీవీ కెమెరాలు సహా పెద్దఎత్తున సామగ్రిని స్వాధీనం చేసుకున్నాయి" అని అమిత్ షా తెలిపారు.

**తుపాకీతో ఇన్‌స్టాలో పోస్టు.. ఇంటికెళ్లి చూస్తే నోట్ల కట్టలు..!**


ఇదిలా ఉండగా.. గత నెలలో మహారాష్ట్ర యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్) రాష్ట్రవ్యాప్తంగా ఓ భారీ ఆపరేషన్‌ను చేపట్టింది. ఇందులో భాగంగా పాకిస్థాన్‌కు చెందిన గ్యాంగ్‌స్టర్ షహజాద్ భట్టీతో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలపై 112 మందిని అధికారులు ➤2లో

## ధైర్యముంటే సభకు రండి..

### వైకాపాకు సీఎం చంద్రబాబు సవాల్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 17)

మెగా డీఎస్సీకి సంబంధించిన ప్రతి అంశాన్నీ ప్రజలకు అందుబాటులో ఉంచామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రభుత్వంపై కుట్రలు పన్నేవాళ్లు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. వైకాపా ఎమ్మెల్యేలకు ధైర్యముంటే దీనిపై చర్చించేందుకు శాసనసభకు రావాలని సవాల్ విసిరారు. అడిగే ప్రశ్నలకు సమాధానం చెబుతామన్నారు. శాసనసభలో సీఎం మాట్లాడారు. "విద్యను తెదేపా ఎప్పుడూ నిర్లక్ష్యం చేయలేదు. గురుకుల పాఠశాలల విధానాన్ని ఎన్టీఆర్ తీసుకొచ్చారు. నేడు దేశవ్యాప్తంగా రెసిడెన్షియల్



పాఠశాలలు వచ్చాయి. గతంలో రంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు కూడా సరిగా ఉండేవి కాదు. ఉమ్మడి రాష్ట్రంలో పాఠశాలలతో పాటు మండలానికి ఒక కళాశాల, డివిజన్‌కు ఒక ఇంజినీరింగ్ కళాశాల, జిల్లాలకు వైద్యకళాశాల ఏర్పాటు విధానాన్ని తీసుకొచ్చాం. ఇప్పుడు రంగారెడ్డి జిల్లాలో ఉన్నన్ని ఇంజినీరింగ్ కళాశాలలు దేశంలో ఎక్కడా లేవు. 1995 నుంచి 2025 వరకు 14 డీఎస్సీల్లో 11 నేనే నిర్వహించా. పాఠశాలల్లో 80 శాతం నా హయాంలో నిర్వహించిన డీఎస్సీల్లో ఎంపికైన టీచర్లే ఉన్నారు. ఒక్కరు కూడా ఎప్పుడూ అవినీతి జరిగిందని చెప్పిన సందర్భమే లేదు. ఇప్పుడు మెగా డీఎస్సీపై వైకాపా నేతలు ఆరోపణలు చేస్తున్నారు. ఎన్డీయే విశ్వసనీయతను దెబ్బతీయాలంటే మీ తరం కాదు.. ఖబడ్దార్. మేం ఏదీ దాచిపెట్టలేదు. ఆన్సర్ కీ, మెరిట్ లిస్ట్, సెలక్షన్ లిస్ట్‌లను ప్రజలకు అందుబాటులో ఉంచాం. ధైర్యం ➤2లో

## డీఎస్సీని చాలా బాధ్యతగా తీసుకుని నిర్వహించాం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 17)

అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. మెగా డీఎస్సీ-2025పై అసెంబ్లీలో మంత్రి లోకేశ్ మాట్లాడారు. డీఎస్సీని చాలా బాధ్యతగా తీసుకుని నిర్వహించామని పేర్కొన్నారు."ఏటా డీఎస్సీని నిర్వహిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చాం. మొత్తం 148 రోజుల్లోనే డీఎస్సీ నియామకాలు పూర్తి చేశాం. విద్యా వ్యవస్థలో తెదేపా ప్రభుత్వం ఎన్నో సంస్కరణలు అమలు చేసింది. టీచర్ల నియామకాలు, బదిలీలు పారదర్శకంగా ఉండాలని సీఎం భావించారు. మా ప్రభుత్వం టీచర్లను సింగపూర్, ఫిన్‌లాండ్‌లకు పంపింది. గతంలో వైకాపా ప్రభుత్వం టీచర్లను మద్యం దుకాణాల ముందు నిలబెట్టింది" అని మంత్రి లోకేశ్ అన్నారు."ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు స్వేచ్ఛ ఉంది. వ్యవస్థను ఎవరైనా ప్రశ్నించవచ్చు. భిన్నాభిప్రాయాలు ఉన్నవారు కోర్టుల్లో 336 కేసులు దాఖలు చేశారు. వర్టికల్, హారిజంటల్ రిజర్వేషన్ అమలు చేయాలని కోర్టు స్పష్టంగా చెప్పింది. డీఎస్సీలో ఇలాంటి రిజర్వేషన్ అమలు దేశ చరిత్రలోనే తొలిసారి. పారదర్శకంగా మేం నియామకాలు చేపట్టాం. అందుకే వేల మంది ఉపాధ్యాయులు స్వచ్ఛందగా బయటకు వచ్చి ప్రభుత్వానికి అండగా నిలిచారు " అని లోకేశ్ అన్నారు.

**ఎక్కడైనా చర్చకు సిద్ధం..** "డీఎస్పీపై జగన్ టీమ్ 11 అనవసర ఆరోపణలు చేస్తోంది. కులం, మతం పేరుతో వైకాపా రాష్ట్రంలో చిచ్చు ➤2లో

## నాగబాబుకు కీలక పదవి.. కేబినెట్ హోదా కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు

ఏపీ గ్రీన్ కార్యనిర్వాహక కమిటీ చైర్మన్‌గా నాగబాబు నియామకం

రాష్ట్రంలో పచ్చదనాన్ని విశేషంగా పెంచడమే ఈ కమిటీ లక్ష్యం

పర్యావరణ సమతుల్యత, అడవుల విస్తరణే ప్రధాన లక్ష్యం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 17)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. జనసేన ఎమ్మెల్సీ, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోదరుడు కొణిదెల నాగబాబుకు ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. ఏపీ గ్రీన్ కార్యనిర్వాహక కమిటీ చైర్మన్‌గా నాగబాబును నియమిస్తూ, ఆయనకు కేబినెట్ హోదా కల్పిస్తూ రాష్ట్ర పర్యావరణ, అటవీశాఖ నుంచి అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి. రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనాన్ని విశేషంగా పెంచడం, పర్యావరణ సమతుల్య తను కాపాడటం, అడవుల విస్తరణే లక్ష్యంగా పనిచేసే ఈ గ్రీన్ కార్యనిర్వాహక కమిటీకి నాగబాబు నేతృత్వం వహించనున్నారు. ఆయన సారథ్యంలో ఈ కమిటీ రాష్ట్రమంతటా ➤2లో



## వందేమాతరంపై సెగలు

### సోనియా క్షమాపణ చెప్పాలి: అమిత్ షా

### ఇది దృష్టి మళ్లించే పన్నాగం: కాంగ్రెస్

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, ఆగస్టు 17)

కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవాల్లో వందేమాతరం గేయాన్ని పూర్తిగా ఆలపించకుండా సోనియా గాంధీ అడ్డుకున్నారన్న అంశంపై ప్రకంపనలు కొనసాగుతున్నాయి. వందేమాతరాన్ని అడ్డుకున్న 'పాపానికి'గానూ జాతికి, ప్రముఖ రచయిత బంకించంద్ర ఛటోపాధ్యాయకు సోనియా క్షమాపణ చెప్పాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా డిమాండ్ చేశారు. ఓటు బ్యాంకు రాజకీయాల దృష్ట్యా వందేమాతరాన్ని కాంగ్రెస్ మరచిపోయిందని ఆరోపించారు. ఆదివారం రాజస్థాన్‌లోని చిత్తోడ్‌గఢ్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. గేయాన్ని మధ్యలోనే ఆపేయాలని సోనియా చెప్పడాన్ని టీవీల్లో లక్షల మంది తిలకించారని చెప్పారు. దేశ ప్రజలు ఆమెను ఎప్పటికీ క్షమించరని, ఏమాత్రం సిగ్గున్నా చేతులు జోడించి.. ప్రజలకు, బంకించంద్ర అమర స్ఫూర్తికి ఆమె క్షమాపణ చెప్పాలని డిమాండు చేశారు. మురికిమయ బుజ్జగింపు రాజకీయాల కోసం జాతీయ గేయాన్ని కాంగ్రెస్ పార్టీ అగౌరవపరిచిందని భాజపా అధ్యక్షుడు ➤2లో

## ఏఈ కుటుంబం ఆత్మహత్యాయత్నం..

### బాధ్యులపై చర్యలు తీసుకుంటాం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 17)

రాజమహేంద్రవరం సమీపంలో పంచాయతీరాజ్ శాఖ అసిస్టెంట్ ఇంజినీర్ నూకరాజు కుటుంబ సభ్యులతో కలిసి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విచారం వ్యక్తం చేశారు. గల్లంతైన వారిని గుర్తించి, రక్షించేందుకు యుద్ధప్రాతిపదికన గాలింపు చర్యలు చేపట్టాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. అవసరమైతే ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాల సేవలను వినియోగించాలని సూచించారు. ఈ ఘటనకు సంబంధించి తూర్పు గోదావరి, కాకినాడ జిల్లాల ఎస్పీలతో ఫోన్‌లో మాట్లాడారు. ఏఈ కుటుంబంతో సహా ఆత్మహత్యాయత్నానికి దారి తీసిన పరిస్థితులపై ఆరా తీశారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని, ఇందులో ఎవరైనా బాధ్యులుగా తేలితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటన నుంచి బయటపడిన నూకరాజు ➤2లో



## డీఎస్సీ సహా అన్నింటిపైనా అసెంబ్లీలో మాట్లాడండి

### ప్రభుత్వంతో సమాధానాలిప్పించే బాధ్యత నాది

### వైకాపా ఎమ్మెల్యేలకు స్పీకర్ అయ్యన్నపాత్రుడి సూచన

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 17)

డీఎస్సీ, ఇతర అంశాలపై వైకాపా అధినేత జగన్, ఆయన పార్టీ ఎమ్మెల్యేలు బయట, రోడ్లపై మాట్లాడడం కాదు, ఏవైనా అనుమానాలుంటే అసెంబ్లీకి వచ్చి అడిగితే ప్రభుత్వం సమాధానం చెబుతుందని శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఎక్కడో రోడ్లపై మాట్లాడి సమాధానం చెప్పాలంటే ఎలాగని ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా జగన్, ఆయన పార్టీ సభ్యులు సభకు వచ్చి మాట్లాడాలని సూచించారు.



అసెంబ్లీ వర్షాకాల సమావేశాల నేపథ్యంలో అయ్యన్నపాత్రుడు 'ఈనాడు-ఈటీవీ'తో మాట్లాడారు.

**ప్రతిపక్ష హోదా గురించి**


తనకు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వాలంటున్న జగన్ వాదనపై స్పీకర్ స్పందిస్తూ.. 'ప్రతిపక్ష నేత హోదా ఇవ్వాలంటే తగిన సంఖ్యాబలం ఉండాలి. గతంలో తెదేపా తరఫున 23 మంది ఎమ్మెల్యేలు గెలిచినప్పుడు.. వారిలో ఐదారుగురిని ఇటు లాగేస్తే మీకు ప్రతిపక్ష నేత హోదా ➤2లో

## అవినీతి, స్కామ్‌లపై కేంద్రానికి బాబా రాందేవ్ హెచ్చరిక

అక్రమాలు, కుంభకోణాలను అరికట్టడానికి కేంద్రం కఠిన చర్యలు తీసుకోవాలన్న బాబా రాందేవ్

చర్యలు తీసుకోకపోతే తాను ఆందోళన చేపట్టాల్సి వస్తుందని హెచ్చరిక

సామాన్యుల సొమ్మును దోచుకునే వారిపై చర్యలు తీసుకోవడం కేంద్రం బాధ్యత అని వ్యాఖ్య



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 17)

దేశంలో పెరుగుతున్న అవినీతి, ఆర్థిక నేరాలు, వివిధ రంగాల్లో వెలుగుచూస్తున్న స్కామ్‌లపై ప్రముఖ యోగా గురు బాబా రాందేవ్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దేశంలో జరుగుతున్న అక్రమాలు, కుంభకోణాలను అరికట్టడానికి ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోకపోతే, తాను మళ్లీ నల్లధనం, అవినీతికి వ్యతిరేకంగా ఆందోళన చేపట్టాల్సి వస్తుందని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.గతంలో అవినీతికి వ్యతిరేకంగా సాగించిన పోరాటాలను గుర్తుచేసిన ఆయన, దేశంలో పారదర్శకతను పెంచడం, సామాన్యుల సొమ్మును దోచుకునే వారిపై చర్యలు ➤2లో

మొదటి పేజీ తరువాయి

# ధైర్యముంటే సభకు రండి..

ఉంటే శాసనసభకు రావాలని సవాల్ విసురుతున్నా. ఇది పవిత్రమైన వేదిక.. ఇక్కడ అడిగితే మేం సమాధానం చెబుతాం. వైకాపా హిట్ అండ్ రన్ పార్టీ.. ఇక్కడికి వస్తే అడ్డంగా దొరికిపోతారు. డీఎస్సీ అభ్యర్థులకు వారి కష్టంతో ఉద్యోగాలు వచ్చాయి. ఉద్యోగాలు వచ్చిన టీచర్లు ధైర్యంగా ఉండాలి. కుట్రలను ఎదుర్కొనే శక్తి ప్రభుత్వానికి ఉంది. నేను ఈ సీటులో కూర్చున్నంత వరకు ఎవరైనా తప్పు చేస్తే అదే చివరి రోజు" అని చంద్రబాబు అన్నారు.

## అది నేరమా?.. టీచర్ల సస్పెన్షన్‌పై వైఎస్ జగన్ ఫైర్!

జగన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు, ముఖ్యంగా ఉపాధ్యాయులపై ముఖ్యమంత్రి చంద్రబాబు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ నేడు సోషల్ మీడియా వేదికగా ధ్వజమెత్తారు."మొదటి రోజు వైఎస్సార్ కడప జిల్లా టీచర్ల సంఘం వారిని, రెండో రోజు అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల టీచర్లను సస్పెండ్ చేశారు. ఆ ఐదుగురు ఉపాధ్యాయులను ఎందుకు సస్పెండ్ చేశారు? వారు చేసిన నేరం ఏమిటి?" అని జగన్ సూటిగా ప్రశ్నించారు. సర్వీసులో చేరినప్పుడు లేని టెట్ నిబంధనను ఇప్పుడు అమలు చేయడంతో లక్ష మందికి పైగా సీనియర్ టీచర్లు ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ నిబంధన నుంచి మినహాయింపు కోరుతూ తమకు అండగా నిలిచిన ఎంపీల సహకారంతో కేంద్ర ప్రభుత్వానికి వినతిపత్రం ఇవ్వడం నేరమా? అని జగన్ నిలదీశారు. తక్షణమే ఉపాధ్యాయుల సస్పెన్షన్లను రద్దు చేసి, వారికి ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని జగన్ డిమాండ్ చేశారు. ఈ అన్యాయమైన సస్పెన్షన్లపై న్యాయపోరాటంలో టీచర్లకు వైసీపీ పూర్తి అండగా ఉంటుందని పేర్కొన్నారు. "మీ రెడ్ బుక్ అరాచక పాలన ఇప్పుడు ప్రభుత్వ ఉపాధ్యాయులను కూడా వదలడం లేదు. చంద్రబాబు గారూ.. నిజానికి మీరే కేంద్ర ప్రభుత్వాన్ని ఈ టెట్ నిబంధనను తొలగించాలని కోరాలి కదా? ఎన్డీఏలో భాగస్వామిగా ఉండి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రంపై ఎందుకు ఒత్తిడి తీసుకురాలేదు?" అని జగన్ విమర్శించారు.

"మీరు చేయాల్సిన పని చేయలేదు. సీనియర్ టీచర్ల సమస్యలను గాలికొదిలేశారు. మా పార్టీ ఎంపీల మద్దతుతో వారు తమ సమస్యను కేంద్రం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తే, దానికి రాజకీయ రంగు పులిమి సస్పెండ్ చేశారు. మీరు చేయలేని పనిని వారు చేయడానికి ప్రయత్నించడమే వారి తప్పా? ఒక సమస్యను పరిష్కరించాల్సింది పోయి, దానికి రాజకీయ దురుద్దేశాలు ఆపాదించడం దారుణం. ఇంతగా ఎలా దిగజారిపోయారు?" అని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఉద్యోగులకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటినీ చంద్రబాబు గాలికొదిలేశారని జగన్ ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పడి మూడో ఏడాది నడుస్తున్నా మధ్యంతర భృతి (ఐఆర్), పీఆర్సీ హామీలు నెరవేర్చలేదని, ఐదు డీఏలు పెండింగ్‌లోనే ఉన్నాయని గుర్తుచేశారు. "చంద్రబాబు గారూ.. అధికార అహంకారంతో మీరు వ్యవహరిస్తున్న తీరును, మీ నియంతృత్వ విధానాలను ప్రజలు గమనిస్తున్నారు. చివరకు మీ నీడను చూసి కూడా మీరు సహించలేని స్థాయికి చేరుకున్నారు" అని జగన్ విమర్శించారు.

## డీఎస్సీ సహా అన్నింటిపైనా అసెంబ్లీలో మాట్లాడండి

కూడా మిగలదు అని చంద్రబాబుతో నాటి ముఖ్యమంత్రి జగన్ ఇదే అసెంబ్లీలో అనలేదా? ఇప్పుడు జగన్‌కు 11 మంది ఎమ్మెల్యేలే ఉన్నారు. ఆయనకు ప్రతిపక్ష నేత హోదా నేను ఎలా ఇవ్వగలను? మీ 11 మంది ఎమ్మెల్యేలు సభకు వచ్చి ప్రభుత్వాన్ని ప్రశ్నించండి. అక్కడే మంత్రులు ఉంటారు. వారితో సమాధానం ఇప్పించే బాధ్యత స్పీకర్‌గా నేను తీసుకుంటా' అని చెప్పారు.

### ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్లపై తప్పుడు ప్రచారం తగదు

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్లు అసాంఘిక కార్యకలాపాలకు వేదికలు అవుతాయంటూ వైకాపా నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై స్పీకర్ స్పందిస్తూ.. 'ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వారి కుటుంబ సభ్యుల వసతి కోసం రాజధానిలో క్వార్టర్లను కట్టిస్తే, వాటి గురించి గతంలో మంత్రిగా కూడా పనిచేసిన పేర్ని నాని తప్పుడు వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసం? లేనిపోని అపోహలు సృష్టించి, తప్పుడు మాటలు మాట్లాడితే చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు నేను వెనుకాడను' అని స్పీకర్ హెచ్చరించారు.

## భాజపా జాతీయ ఉపాధ్యక్షురాలిగా పురందేశ్వరి.. కాషాయ దళం కొత్త టీమ్ ఇదే

రాజస్థాన్ మాజీ సీఎం వసుంధర రాజే సింధియాతో పాటు తీరథ్ సింగ్ రావత్ (ఉత్తరాఖండ్), రామ్ మాధవ్ (దిల్లీ), బైజయంత్ జయ్ పాండా (ఒడిశా), రేఖా వర్మ, వర్షాబెన్ నరేంద్రభాయ్ దోషీ (గుజరాత్), డాక్టర్ భారతీ ప్రవీణ్ పవార్ (మహారాష్ట్ర), సర్దార్ మన్‌ప్రీత్ సింగ్‌బాదల్ (పంజాబ్), లాల్ సింగ్ ఆర్య (మధ్యప్రదేశ్), ప్రొఫెసర్ ఎం.నాగరాజా (కర్ణాటక), ప్రొఫెసర్ తారిఖ్ మన్సూర్ (ఉత్తర్‌ప్రదేశ్), డాక్టర్ మధుచంద్ర కర్ (పశ్చిమబెంగాల్)లకు చోటు దక్కింది. వీరంతా భాజపా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ సారథ్యంలో పనిచేయనున్నారు. అలాగే, కేంద్ర మాజీమంత్రి స్మృతి ఇరానీ జాతీయ ప్రధాన కార్యదర్శుల్లో ఒకరిగా నియమితులై పార్టీలోని కీలకమైన సంస్థాగత బాధ్యతల్లోకి తిరిగి వచ్చారు.

జాతీయ సంస్థాగత ప్రధాన కార్యదర్శి పదవి బీఎల్ సంతోష్‌కు దక్కింది.

జాతీయ సంస్థాగత సంయుక్త ప్రధాన కార్యదర్శులు: శివప్రకాశ్, సౌధాన్ సింగ్

జాతీయ ప్రధాన కార్యదర్శులు: వినోద్ తావ్డే, సునీల్ బన్సల్, విప్లవ్ కుమార్ దేవ్, స్మృతి ఇరానీ, డాక్టర్ సతీశ్ పునియా, గజేంద్ర పటేల్, హరీశ్ ద్వివేదీ, సంజయ్ భాటియా నియమితులయ్యారు.

జాతీయ కార్యదర్శులు: కవిత పాటీదార్, కె.సురేంద్రన్, డాక్టర్ భోలాసింగ్, డాక్టర్ ప్రదీప్ వర్మ, జగదీశ్ ఈశ్వరభాయ్ పటేల్, డాక్టర్ సందీప్ పాఠక్, ఫాంగ్నోన్ కొన్యక్, సంగీతా యాదవ్, అనిల్ ఆంటోనీ, ఎం.వెంకటేషన్, మనోజ్ తిగ్గా, సిద్ధార్థ్ శంబు, స్వదేశ్ సింగ్, మృగాంగ్ దేవ్ బర్మన్, రోహన్ గుప్తా, జై ప్రకాశ్ జాతీయ కోశాధికారిగా పీయూష్ గోయల్ నియమితులయ్యారు. సంయుక్త కోశాధికారి పదవికి రాజేశ్ మంగల్‌ను పార్టీ ఎంపిక చేసింది. త్వరలో కేంద్రమంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ జరగనున్నట్లు కేంద్రమంత్రి రామ్‌దాస్ అఠవాలే వెల్లడించారు. భాజపా, మిత్రపక్షమైన ఎన్సీపీకి చెందిన కొత్త వారిని మంత్రివర్గంలోకి తీసుకుంటారనే ప్రచారం జరుగుతోంది. సంస్థాగత మార్పులు చేసిన నేపథ్యంలో కొత్తవారికి చోటు దక్కే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. తాజాగా ప్రకటించిన జాతీయస్థాయి పదవుల్లో తెలంగాణ నుంచి ఎవరికీ చోటు దక్కకపోవడం గమనార్హం.

## ఆ ఉగ్ర నెట్‌వర్క్‌ను భూస్థాపితం చేశాం: అమిత్ షా

ప్రశ్నించారు. గ్యాంగ్‌స్టర్ భట్టీ సోషల్ మీడియా ప్లాట్‌ఫాంల ద్వారా దేశ వ్యతిరేక కార్యకలాపాల వైపు యువతను ఆకర్షించడానికి, వారిని ప్రభావితం చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు ఏటీఎస్ అధికారి ఒకరు తెలిపారు.ప్రభుత్వ వివరాల ప్రకారం.. షహజాద్ భట్టీ నెట్‌వర్క్ అనేది పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఒక ఉగ్రవాద గ్రూప్. భారత్‌లో పలు బాంబు దాడులు, హత్యల వెనుక దీని హస్తం ఉంది. పోలీస్, రక్షణ, మతపరమైన ప్రదేశాలను రెక్కీ చేసేందుకు, గూఢచర్యం కోసం సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు స్థానిక మధ్యవర్తులకు డబ్బు చెల్లిస్తోంది. భట్టీపై ఎన్ఐఏ పలు కేసులను దర్యాప్తు చేస్తోంది. ఈ ఏడాది ఏప్రిల్‌లో అతడిని పరారీలో ఉన్న నిందితుడిగా పేర్కొంటూ ఓ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసింది.

## నాగబాబుకు కీలక పదవి.. కేబినెట్ హోదా కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు

విస్తృతంగా పర్యటిస్తూ పర్యావరణ పెంపొందింపు కార్యక్రమాలు, మొక్కలు నాటే భారీ ప్రాజెక్టుల పరిశీలన, పర్యవేక్షణను మరింత వేగవంతం చేయనుంది. పర్యావరణ పరిరక్షణకు మేలు చేకూరేలా కీలక కార్యక్రమాలను రూపొందించడంలో నాగబాబు నేతృత్వంలోని ఈ కమిటీ అత్యంత కీలక పాత్ర పోషించనుంది.

## వందేమాతరంపై సెగలు

నితిన్ నబీన్ ఆరోపించారు. కాంగ్రెస్ కార్యాలయ పరిణామం బెంగాల్ ప్రజల మనోభావాల్ని ఎంతో గాయపరిచిందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సువేందు అధికారి పేర్కొన్నారు. సోనియా క్షమాపణ చెప్పాలని బంకించంద్ర వంశస్థుడు, భాజపా ఎమ్మెల్యే సుమిత్రో ఛటర్జీ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నేతలపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరుతూ దిల్లీలోని ఐపీ ఎస్టేట్ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు దాఖలైంది. సోనియా తదితరులపై మంగళూరులోనూ భాజపా నేతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

విభజనవాద ఎజెండాతోనే..: అమిత్ షా సహా భాజపా నేతలు చేసిన ఆరోపణల్ని కాంగ్రెస్ ఖండించింది. ప్రభుత్వ ఘోర వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి వారంతా ప్రయత్నిస్తున్నారని తోసిపుచ్చింది. విభజనవాద ఎజెండాతోనే వందేమాతరాన్ని భాజపా ప్రస్తావిస్తోందని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ ఆరోపించారు.

## ఏఈ కుటుంబం ఆత్మహత్యాయత్నం..

మనుమడి ఆరోగ్య పరిస్థితి వివరాలను కూడా పవన్ అడిగి తెలుసుకున్నారు. బాలుడికి అవసరమైన వైద్య సాయం అందించి పూర్తి స్థాయిలో కోలుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి సమస్యకు పరిష్కార మార్గం ఉంటుందని, క్షణికావేశం, మానసిక ఒత్తిడికిలోనై ఎవరూ ప్రాణాలు తీసుకునే నిర్ణయాలు తీసుకోవద్దని పవన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బెదిరింపులు, వేధింపులు లేదా ఇతర ఇబ్బందులు ఎదురైనప్పుడు తక్షణమే పోలీసులు, సంబంధిత అధికారులను సంప్రదించి చట్టపరమైన సహాయం పొందాలన్నారు. ప్రాణం అమూల్యమైందని, సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు.

## డీఎస్సీని చాలా బాధ్యతగా తీసుకుని నిర్వహించాం

పెడుతోంది. గొడ్డలి పార్టీ అధ్యక్షుడు సభకు రాలేదు. జగన్ అనే వ్యక్తి అంబేడ్కర్ రాజ్యాంగాన్నే ప్రశ్నిస్తున్నారు. అంబేడ్కర్ రాజ్యాంగంలో రిజర్వేషన్లు తీసుకువచ్చారు. వర్టికల్, హారిజంటల్ రిజర్వేషన్లను పారదర్శకంగా నిర్వహించాలనే లక్ష్యంతో ఉన్నాం. ప్రెస్‌మీట్లు ఎందుకు.. జగన్ సభకు ఎందుకు రాలేదు. తేదీ, సమయం ఖరారు చేయండి.. చర్చకు నేను సిద్ధం. సభలోపలనైనా.. వెలుపలనైనా.. ఎక్కడైనా నేను సిద్ధం. నేనేమీ పారిపోవట్లేదు.. మీలాగా నాపై సీబీఐ కేసులు లేవు.. బెయిల్‌పై లేను. సభకు వచ్చి చర్చించాలని సవాల్ విసురుతున్నా" అని లోకేశ్ అన్నారు.

## అవినీతి, స్కామ్‌లపై కేంద్రానికి బాబా రాందేవ్ హెచ్చరిక

తీసుకోవడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. వ్యవస్థలో పేరుకుపోయిన లోపాలను సరిదిద్దాలని, లేనిపక్షంలో ప్రజల తరఫున గళం విప్పడానికి తాను ఏమాత్రం వెనుకాడబోనని తేల్చి చెప్పారు. పతంజలి సంస్థ ఉత్పత్తులకు సంబంధించి ఇటీవల న్యాయస్థానాల్లో ఎదురైన వివాదాలు, వ్యాపార ప్రకటనలపై వచ్చిన విమర్శల నేపథ్యంలో, బాబా రామ్‌దేవ్ నేరుగా కేంద్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేయడం రాజకీయ, సామాజిక వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## ఏ ఒక్కరు ఓటు హక్కు కోల్పోకుండా పారదర్శక చర్యలు చేపట్టాలి



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఆగస్టు 17)

దేశంలో పారదర్శకంగా ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలన్న లక్ష్యంతో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియపై ఏ ఒక్క ఓటరు హక్కు కోల్పోకుండా పారదర్శక చర్యలు చేపడుతున్నట్లు మండల తహశీల్దార్ జే ప్రభాకరరావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని సర్ ప్రక్రియలో భాగంగా ప్రస్తుతం 2002 ఓటర్ల జాబితాకి అనుసంధానం కాని కుటుంబికుల పేరు, వయస్సు సరిపోని వారందరికీ నోటీసులు ఇచ్చి విచారణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నగంజాం, పెదగంజాం గ్రామాల బిఎల్ఓలు, సుపర్వైజర్లు, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి ఉత్సవాల ఏర్పాట్ల పై దృష్టి సారించాలి

జిల్లా కలెక్టర్ పి రాజాబాబు





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 17)

ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి ఉత్సవాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లపై ఇప్పటి నుంచే దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. ఈ నెల 23వ తేదీన పంతులు జయంతి నేపథ్యంలో వేడుకల నిర్వహణపై సోమవారం గ్రీవెన్స్ హాలులో జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారితో కలిసి సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రకాశం భవనంలోనూ, వినోద రాయునిపాలెం, దేవరంపాడులో కూడా ఈ వేడుకలు నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ఆహ్వాన పత్రాల అందజేత, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ప్రోటోకాల్ విషయాలలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా వ్యవహరించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పివి రమణ, జడ్పీ సీఈవో చిరంజీవి, డిపిఓ అనుపమ, డీఈవో సివి రేణుక, డిఆర్‌డిఏ పిడి నారాయణ, డ్వామా పిడి జోసఫ్ కుమార్, పంచాయతీ రాజ్ ఎస్ఈ అశోక్, జిల్లా బిసి సక్షేమ అధికారి నిర్మల జ్యోతి, ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్

(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, ఆగస్టు 17)



మండలంలోని చిన్నారికట్ల గ్రామ శివారులో పేకాట ఆడుతున్న వారి పై ఎస్ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ఆకస్మికంగా దాడి చేశారు. ఈ దాడిలో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.1510 నగదు, రెండు బైకులు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ కోసం పోరాడిన వారికి ఘన సన్మానం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 17)

2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ కోసం పోరాడిన పోరాట యోధులను రాష్ట్ర సంఘం 130 మందిని రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. 2019లో నిర్వహించిన పాదయాత్రలో మూడు రోజులు పాల్గొన్న, 2022 అక్టోబర్ నెలలో జరిగిన ఆమరణ నిరాహార దీక్షలో మూడు రోజులు పాల్గొన్న పోరాట యోధులు ప్రకాశం జిల్లా నుండి యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి ఎస్ రవి, ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ హై, మార్కాపురం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓ వీరారెడ్డి, ఆర్ నారాయణ, కీలక భూమిక వ్యవహరించారు. రాష్ట్ర సంఘం విజయవాడలోని మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో పై కార్యక్రమాల్లో పాల్గొన్న యుటిఎఫ్ శ్రేణులను గుర్తించి 130 మంది పోరాటయోధులను ఘనంగా సన్మానించడం జరిగింది. పిడిఎఫ్ ఎమ్మెల్సీ బి గోపిమూర్తి, యుటిఎఫ్ వేదిక మీదకు ఆహ్వానించారు. మాజీ పిడిఎఫ్ ఎమ్మెల్సీ బాలసుబ్రమణ్యం, మెడల్స్(గోల్డ్, బ్రాంజ్, సిల్వర్)ను బహూకరించారు. మాజీ పిడిఎఫ్ ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు, ఐవి ఇద్దరు కలిసి మెమొంటోను బహూకరించారు. పూర్వపు రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు సంజీవరావు కుమార్ రాజా సర్టిఫికెట్స్‌ను, బుక్స్ ప్రధానం చేసారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నక్క వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ హై మాట్లాడుతూ యుటిఎఫ్ రాష్ట్ర సంఘం, జాతీయస్థాయిలో ఎస్టిఎఫ్ఐతో కలిసి ఢిల్లీలో చేసిన అనేక పోరాటాలు రాష్ట్రస్థాయిలో పాదయాత్రలు, నిరాహార దీక్షలు, కోర్టుల్లో కేసులు, రాష్ట్ర విద్యాశాఖ అధికారులకు వినతులు రాజకీయ నాయకులకు మెమోరాండంలు, నిరసనలు తెలియజేస్తేనే రాష్ట్ర ప్రభుత్వం మెమో నంబర్ 57 అమలు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించిందని తెలిపారు. ప్రకాశం జిల్లా ఉపాధ్యాయుల నిధి పోర్టల్‌లోని సిఎఫ్ఎంఎస్ , ఎన్టీఆర్ ట్రస్టు సిఎస్సి లోనే పెండింగ్ మెడికల్ బిల్లు పైన కూడా రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిల్లా లెటడ్ మీద సమస్యలు విన్నవించారు. ప్రకాశం జిల్లా పోరాటవీరులకు రాష్ట్ర సంఘం ఘనంగా సన్మానించడం పై జిల్లా అధ్యక్షులు కిలారి వెంకటేశ్వర్లు, సీనియర్ కామ్రేడ్ డి వీరాంజనేయులు, జి హరిబాబు, పలువురు సీనియర్ కార్యకర్తలు అధికారులు వీరికి శుభాకాంక్షలు తెలిపారు.


ప్రకాశం


మార్కాపురం


బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
18.08.26 మంగళవారం


# ఎస్ఐల పై గంజాయి ఆరోపణలు అవాస్తవం

- నిజాలు తెలుసుకోవాలని మాట్లాడాలి
- మీడియా సమావేశంలో ఎస్పీ హర్షవర్ధన్ రాజు
- సంతమాగులూరు, బల్లికురవ ఎస్ఐలపై గంజాయి ఆరోపణలు అవాస్తవం
- ఎస్ఐ సిగరెట్టు కాల్చాడు అనేది పూర్తిగా విరుద్ధం
- కొందరు నిరాదరణ ఆరోపణలు చేయటం తగదు
- ఇద్దరు ఎస్ఐలు ఎక్కడికి పారిపోలేదు
- వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఆగస్టు 17)
అద్దంకి సర్కిల్ పోలీస్ స్టేషన్‌ను సోమవారం ఎస్పీ హర్షవర్ధన్ రాజు పర్యవేక్షించారు. సంతమాగులూరు, బల్లికురవ ఎస్సైలు ప్రమాదానికి కారణమైన కారును ఎస్పీ పరిశీలించారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ.. ఇద్దరు ఎస్పీ లపై గంజాయి ఆరోపణలు పూర్తిగా అవాస్తమని అన్నారు. రాబడిన సమాచారం మేరకు ఓ కేసు నిమిత్తం గంజాయి, లిక్కర్ బాటిల్ లను వారు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. కేసు ఇన్వెస్టిగేషన్ లో పోలీసులు సివిల్ లో ఉండటం,

4

# పెద్దగంజాం- కొత్తగొల్లపాలెం బీటీ రోడ్డుతో కళకళ

**ఎమ్మెల్యే ఏలూరి కృషితో రూ.3.15 కోట్లతో 4 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం పూర్తి**

**సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే ఏలూరికి కృతజ్ఞతలు తెలిపిన చిన్నగంజాం మండల ప్రజలు**



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఆగస్టు 17)
చిన్నగంజాం మండలంలోని పెద్దగంజాం కొత్త గొల్లపాలెం రహదారి తారు రోడ్డుతో తళ తళ లాడుతుంది. పెద్దగంజాం నుంచి రాజు బంగారుపాలెం, పెద్దగంజాం నుంచి కొత్తగొల్లపాలెం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక చొరవతో పూర్తయ్యాయి. సుమారు రూ. 3.15 కోట్ల వ్యయంతో 4 కిలోమీటర్ల మేర నిర్మించిన తార రోడ్డు అందుబాటులోకి రావడంతో గ్రామాల ప్రజల రాకపోకలు సులభతరం కానున్నాయి. పెద్దగంజాం పంచాయతీ పరిధిలోని కొత్తగొల్లపాలెంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సభ నిర్వహించిన సందర్భంగా స్థానిక రహదారి సమస్యను ఎమ్మెల్యే ఏలూరి ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పెద్దగంజాం నుంచి రాజు బంగారుపాలెం, పెద్దగంజాం నుంచి కొత్తగొల్లపాలెం వరకు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సీఎం చంద్రబాబు రోడ్డు నిర్మాణానికి నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు నిధుల విడుదలకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో పనులకు మార్గం సుగమమైంది. అయితే యుద్ధ ప్రభావం నేపథ్యంలో రోడ్డు నిర్మాణ పనులు ఆలస్యమయ్యాయి. ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక చొరవతో అధికారుల పనులను వేగవంతం చేసి రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేశారు. దీంతో ఇప్పటివరకు ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. కొత్తగా నిర్మించిన బీటీ రోడ్డుతో గ్రామాలు ప్రధాన రహదారులతో అనుసంధానం కావడంతో ప్రయాణ సమయం తగ్గడంతో పాటు ▶మిగతా 4లో

# హర్షిణి కాలేజ్ యాజమాన్యం విద్యార్థి సర్టిఫికెట్లు వెంటనే అందజేయాలి

ఎస్ఎఫ్ఐ నాయకులు



4

# పునరావాస గ్రామాల ప్రజలను వీలైనంత త్వరగా తరలించండి

**అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం**




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఆగస్టు 17)
వెలిగొండ ప్రాజెక్టు పునరావాస గ్రామాల ప్రజలను వీలైనంత త్వరగా అక్కడి నుంచి తరలించాలని జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత అధికారులను ఆదేశించారు. సోమవారం రాత్రి పునరావాస గ్రామ ప్రజల తరలింపు, పరిహారం పంపిణీ పరిస్థితి, ఇతర అంశాలపై జిల్లా స్థాయి అధికారులు, ఇతర సిబ్బంది ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామాల వారీగా ఎంతమందికి ▶మిగతా 4లో

# పోలీసుల కారులో గంజాయి ఎలా వచ్చింది? సమాధానం చెప్పాలి



- ఎస్ఐల కారులో గంజాయి ఘటనపై సిట్‌తో విచారణ జరపాలి
- శంకవరప్పాడు ఘటనపై సిట్ వేయాలి
- పోలీసుల కారులో గంజాయి, మద్యం, నగదు, మారకద్రవ్యాలు
- ఇద్దరు ఎస్ఐలను తప్పించడంలో అద్దంకి సీఐ అత్యుత్సాహం
- గ్రానైట్ లావాదేవీలతోనే పోలీసులు పార్టీ
- శంకవరపాడు ఘటన పై వైసిపి జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఫైర్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 17)
కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని గంజాయి రాష్ట్రంగా మారుస్తుందని దర్శి ఎమ్మెల్యే, వైసిపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ఆరోపించారు. ఒంగోలులోని వైసీపీ జిల్లా కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 16వ తేదీన అద్దంకి నియోజకవర్గంలోని శంకవరపాడు గ్రామంలో బల్లికురవ ఎస్సై నాగరాజు, సంతమాగులూరు ఎస్సై నాగమల్లేశ్వరరావు ఇద్దరూ డ్రైవ్ చేస్తున్న కారులో ఎన్నడూ లేని విధంగా ఒక యాక్సిడెంట్ చేశారన్నారు. కారులో ఒక పెద్ద గంజాయి మూట, మరక ద్రవ్యాలు, అన్ ఐడెంటిఫైడ్ బ్యాగ్స్, మద్యం, బీరు బాటిళ్లు తో పాటుగా ▶మిగతా 4లో

# పోలీసుల కారులో గంజాయి ఎలా వచ్చింది? సమాధానం చెప్పాలి



డ్రైవర్ సీటు కింద కప్పులు, గ్లాసులు, మద్యం బాటిల్స్ ఉన్న వీడియోలు రాష్ట్ర మొత్తం హల్చల్ చేస్తున్నాయన్నారు. ఒకపక్క చంద్రబాబు నాయుడు, హోమ్ మినిస్టర్ గంజాయి లేని రాష్ట్రంగా ఏపీ ని తయారు చేస్తున్నామని రోజు ప్రకటనలు చేస్తున్నారన్నారు. డ్రైవ్ చేస్తున్న కారులో గంజాయి ఎక్కడి నుంచి వచ్చిందో చెప్పాలన్నారు. ఇది లీగల్ గంజాయ, లేక ఇన్ లీగల్ గంజాయ అని ప్రశ్నించారు. అది లీగల్ గంజాయి అయితే ఏ కేసులో పట్టుబడింది, దానికి సంబంధించిన ఎఫ్ఐఆర్లు వెంటనే మీడియా ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. ఎటువంటి కేసు నమోదు కానప్పుడు ఈ గంజాయిని పోలీసులకు ఎవరు సప్లై చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. పోలీసులు రోడ్డుపై దొరికింది, దానిని తీసుకువచ్చి డిక్కీలో పెట్టామని అబద్దాలను ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. గంజాయి కూడా చుట్టుపక్కల గ్రామస్తులు పోలీసుల బిహేవియర్ గమనించి, పోలీసులు చేసిన యాక్సిడెంట్లను గమనించి, డిక్కీ ఓపెన్ చేయాలని డిమాండ్ చేసే వరకు ఎవరికీ తెలియదన్నారు. చట్ట ప్రకారం మీరు ఎక్కడ డిక్కీని ఓపెన్ చేయలేదని, ప్రజల డిమాండ్ మేరకే ఓపెన్ చేశారని పేర్కొన్నారు. ఇద్దరు ఎస్ఐలు ఆ ప్రాంతంలో ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. మీరు అఫీషియల్ డ్యూటీ లో ఉన్నారా, అనఫిషియల్ డ్యూటీ లో ఉన్నారా చెప్పాలని డిమాండ్ చేశారు. అద్దంకి అసెంబ్లీ ఇంచార్జ్ చింతలపూడి అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రాథమిక సమాచారం ప్రకారం బల్లికురవ మండలంలోని గంగమ్మ తల్లి గుడి దగ్గర చాలామంది ఎస్ఐలు, సిఐలు, కానిస్టేబుళ్లు ఒక పార్టీ చేసుకొని తిరుగు ప్రయాణంలో ఈ యాక్సిడెంట్ జరిగినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారని పేర్కొన్నారు. ఆ నియోజకవర్గానికి సంబంధం లేని గురజాల సీఐ మురళి అక్కడికి ఎందుకు వచ్చారో చెప్పాలన్నారు. మీరు ఆ ప్రాంతంలో పార్టీ చేసుకున్నట్లు ఆధారాలు తెల్ల తేటమవుతున్నాయన్నారు. గూగుల్ టేక్ అవర్ ద్వారా, సెల్ టవర్ల ద్వారా విచారణ జరిపిస్తే వాస్తవాలు బయటపడతాయని పేర్కొన్నారు. తప్ప తాగి ఆటోను యాక్సిడెంట్ చేసి, నలుగురిని గాయాల పాలు చేసి, బైకును వెంబడిస్తుంటే యాక్సిడెంట్ అయిందని పోలీసులు కట్టు కథలు చెప్పటం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. చంద్రబాబు నాయుడు పోలీసుల అరాచకాలతో పాటుగా, గంజాయి గురించి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇద్దరు ఎస్ఐలు ఉన్న బండిలో గంజాయి దొరికితే దాని గురించి హోం మినిస్టర్ సమాధానం చెప్పాలన్నారు. దీనిపై ఎంక్వయిరీ చేయాల్సిన కనీస బాధ్యత మీకు లేదా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సమగ్రమైన ఎంక్వయిరీ సిట్ ద్వారా జరిపించాలని డిమాండ్ చేశారు. ఇన్సిడెంట్ స్పాట్ నుండి ఇద్దరు ఎస్ఐలను ఎస్పై ఎందుకు తప్పించారో చెప్పాలన్నారు. మీరు మద్యం తాగి ఉన్నారని తెలుసుకొని అద్దంకి సీఐ మిమ్మల్ని ఎక్కడి నుంచి తెప్పించారన్నారు. అక్కడ ఎవరిని ఫోటోలు కానీ, వీడియోలు కానీ తీయనీయటం లేదన్నారు. ఇది జెన్యూన్ గా జరిగితే పోలీసులకు భయమెందుకు చెప్పాలన్నారు. అన్ ఐడెంటిటీ బ్యాగులో గంజాయి, డ్రగ్స్, మద్యంతోపాటుగా ఇంకేమున్నాయో చెప్పాలని డిమాండ్ చేశారు. పోలీసులు తప్పులు చేయకుండా ఉంటే, పోలీస్ స్టేషన్ కు ఎందుకు రాలేదని, బ్లడ్ శాంపిల్స్ తీసి ఎందుకు పరీక్షలు చేయలేదని ప్రశ్నించారు. ఈ ఘటనపై వెంటనే సిట్ ద్వారా సమగ్ర దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వైసిపి ఒంగోలు పార్లమెంటు పరిశీలకులు బత్తుల బ్రహ్మానంద రెడ్డి, ఒంగోల్ అసెంబ్లీ ఇన్చార్జ్ చందూరి రవిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## పునరావాస గ్రామాల ప్రజలను వీలైనంత త్వరగా తరలించండి

పరిహారం చెల్లించారు, ఇంకా చెల్లించిన వారి పరిస్థితి, అక్కడ నెలకొన్న అంశాలపై వారిని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు గ్రామాల నుంచి ఎంతమంది వెళ్లారు వంటి అంశాలపై ఆరా తీశారు. ఇంకా పరిహారం రాని వారికి త్వరలో పరిహారం అందజేయడం జమ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలతో సానుకూలంగా వ్యవహరించి వారిని అక్కడ నుంచి తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. అదే విధంగా పునరావాస కాలనీల్లో ఇంకా మిగిలి ఉన్న మౌలిక వసతులను యుద్ధ ప్రాతి పదికన పూర్తి చేయాలని పేర్కొన్నారు. వారు అక్కడి నుంచి తరలివచ్చిన తర్వాత రేషన్, పెన్షన్ పంపిణీ వంటి అంశాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత అధికారుల దేనని స్పష్టం చేశారు. ప్రభుత్వం త్వరలో వెలుగొండ ప్రాజెక్టు నుంచి నీటి విడుదల చేయనున్న నేపథ్యంలో ఆ దిశగా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, మార్కాపురం, కనిగిరి ఆర్డీవోలు వెంకట శివరామిరెడ్డి, అజయ్ కుమార్, వెలుగొండ ప్రాజెక్ట్ ఎస్ఈ అబుతాలిం, జిల్లా రవాణా శాఖ అధికారి రాంబాబు, వ్యవసాయ శాఖ జిల్లా ఇన్చార్జి అధికారి బాలాజీ నాయక్, డ్వామా పీడీ సువార్త, డిఆర్డిఏ పీడి శివ నారాయణ, మైక్రో ఇరిగేషన్ పీడి జెన్నెమ్మ, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## హర్షిణి కాలేజ్ యాజమాన్యం విద్యార్థి సర్టిఫికెట్లు వెంటనే అందజేయాలి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 17)**

ఒంగోలులోని హర్షిణి కాలేజ్ డిగ్రీ కళాశాల విద్యార్థి పిల్లి రాకేష్ ఒరిజినల్ విద్యార్హత సర్టిఫికెట్ల విషయంలో ఏర్పడిన సమస్యపై ఎస్ఎఫ్ఐ జోక్యం చేసుకుంది. ఈ విషయాన్ని సోమవారం జరిగిన స్పందనలో డిప్యూటీ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా వారు కళాశాల యాజమాన్యంతో మాట్లాడి సర్టిఫికెట్లు అందజేస్తామని హామీ ఇచ్చారు. అయితే ఇప్పటివరకు విద్యార్థికి సర్టిఫికెట్లు అందకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఒక విద్యార్థికి తనకు నచ్చిన కోర్సును చదివే హక్కు ఉంది. ఒక కోర్స్ చేరి అది నచ్చకపోతే ఆ ఏడాదికి ఫీజు చెల్లించుకుని మరో కోర్సు చేరే అవకాశం కూడా ఉంది. దీనికి విరుద్ధంగా విద్యార్థుల యొక్క స్వేచ్ఛ పై తన చదువు కాకుండా కాలేజీ యాజమాన్యాల అవసరాల మేరకు విద్యార్థి చదువుకోవాలి అనే విధంగా వ్యవహరించడం సరైనది కాదన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఒరిజినల్ సర్టిఫికెట్లు ఎంతో కీలకం. కాబట్టి రాకేష్ సర్టిఫికెట్లను ఎలాంటి ఆలస్యం లేకుండా అందజేసి సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించాలని కళాశాల యాజమాన్యాన్ని కోరారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరాస్వామి, వినోద్ తెలిపారు.

# ఎస్ఐల పై గంజాయి ఆరోపణలు అవాస్తవం



ప్రైవేట్ వెహికల్ ఉపయోగించటం తప్పేమీ కాదని ఎస్పీ హర్షవర్ధన్ రాజు స్పష్టం చేశారు. వారు కారులో వెళుతుండగా శంకవరప్పాడు వద్ద మరొక వాహనాన్ని తప్పించిపోయి ఆటో ఢీకొన్నారని ఎస్పీ చెప్పారు. ప్రమాదం సమయంలో ఎస్సైలు పారిపోయారని, సిగరెట్ కాల్చారని ఆరోపణలు పూర్తిగా విరుద్ధమని ఎస్పీ హర్షవర్ధన్ రాజు పేర్కొన్నారు. వారు ఎక్కడికి పారిపోలేదని, 108కు స్వయంగా ఫోన్ చేసి క్షతగాత్రరాలని ఆసుపత్రికి పంపించారని ఆయన గుర్తు చేశారు. అనంతరం ఆమెను ఆసుపత్రిలో కూడా ఆ ఎస్సైలు పరామర్శించారని తమ దగ్గర వీడియో ఎవిడెన్స్ ఉందని, తెలియజేశారు. గంజాయి కు సంబంధించి ఆధారాలను కోర్టుకు సమర్పిస్తామని ఎస్పీ హర్షవర్ధన్ రాజు చెప్పారు. కొంతమంది పూర్తిగా నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని, వాస్తవాలు తెలుసుకోవాలని ఎస్పీ హర్షవర్ధన్ రాజు హితవు పలికారు. దీనివలన ప్రజల్లో రాంగ్ వర్షన్ వెళుతుందని ఆయన చెప్పారు. పోలీసుల ఆత్మ అభిమానాన్ని దెబ్బతీయవొద్దని ఎస్పీ హర్షవర్ధన్ రాజు తెలిపారు. ఇటీవల అద్దంకిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించి తను స్వయంగా పాల్గొని అధికారులకు సూచనలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు కూడా తీసుకున్నట్లు చెప్పారు.





## పెద్దగంజాం-కొత్తగొల్లపాలెం బీటీ రోడ్డుతో కళకళ

రవాణా సౌకర్యాలు మెరుగుపడనున్నాయి. రోడ్డు నిర్మాణం పూర్తికావడంపై చిన్నగంజాం మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యను గుర్తించి పనులు పూర్తి చేయించిన ఎమ్మెల్యే ఏలూరికీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, ఎమ్మెల్యే ఏలూరి కృషితో నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధి వేగంగా జరుగుతోందని స్థానికులు పేర్కొన్నారు.

## 'మీకోసం' అర్జీల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యమివ్వాలి జిల్లా కలెక్టర్ పి రాజాబాబు





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 17)**

' మీకోసం ' అర్జీల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యమివ్వాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు స్పష్టం చేశారు. ఈ దిశగా జిల్లా స్థాయి అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. సోమవారం ప్రకాశం భవనంలో నిర్వహించిన ' మీకోసం ' కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, డిఆర్ఓ పి వెంకటరమణ, ఇతర అధికారులతో కలిసి ప్రజల నుంచి ఆయన అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 284 అర్జీలు వచ్చాయి. వీటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కింద స్థాయి సిబ్బంది ఇచ్చే నివేదికలపై ఆధారపడకుండా జిల్లా స్థాయి అధికారి క్షేత్రస్థాయిలో పర్యటించి ఈ అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. శాఖాపరంగా పథకాల అమలును నిరంతరం పరిశీలిస్తూ ఉండాలన్నారు. ' మీకోసం ' అర్జీలకు పరిష్కారం, ఐవిఆర్ఎస్ ఫోన్ కాల్స్‌లో సానుకూల ప్రజాభిప్రాయం పెంపు కోసం ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నందున అధికారులు కూడా ఇదే స్ఫూర్తితో మరింత చురుకుగా పనిచేయాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. అర్జీలకు సకాలంలో సహేతుక పరిష్కారం చూపాలని ఆయన స్పష్టం చేశారు. తమ స్థాయిలో పరిష్కరించలేని పక్షంలో అందుకు కారణాలను కూడా అర్జీదారులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మాధురి, జిల్లా స్వర్ణ గ్రామ - స్వర్ణ వార్డు సచివాలయాల నోడల్ అధికారి వెంకటేశ్వరరావు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మద్దిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో హత్య జరిగిన ప్రదేశాన్ని పరిశీలించిన ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు

హత్య ఘటన పై ఆరా
కేసును త్వరితగతిన ఛేదించేందుకు
అధికారులకు పలు కీలక సూచనలు





**(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, ఆగస్టు 17)**

ప్రకాశం జిల్లా దర్శి మండలం బొట్లపాలెం గ్రామానికి చెందిన ముత్తుకూరు శ్రీదేవి (43) అనే మహిళ మద్దిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని వెల్లంపల్లి సమీపంలో పైపుల ఫ్యాక్టరీ ఎదురుగా సోమవారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసినారు. ఈ నేపథ్యంలో హత్య జరిగిన నేరస్థలాన్ని ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం నేరస్థలానికి చుట్టుపక్కల పరిశీలించి, హత్య జరిగిన విధానం, నేరం జరిగిన తీరు తదితర అంశాల పై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ సిబ్బంది సేకరించిన ఆధారాలను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. నేరస్థలంలో లభించిన ప్రతి ఆధారాన్ని జాగ్రత్తగా భద్రపరచాలని అధికారులను ఆదేశించారు. నేరం జరిగిన తీరును బట్టి మృతురాలి గత చరిత్ర, ఆమెకు సంబంధించిన వ్యక్తులు, అనుమానితుల వివరాలపై అన్ని కోణాల్లో పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయాలని సూచించారు. కేసు దర్యాప్తు లో గుర్తుంచుకోవాల్సిన ముఖ్యమైన విషయాలను అధికారులకు వివరించారు, కేసును త్వరితగతిన ఛేదించేందుకు అవసరమైన పలు కీలక సలహాలు, సూచనలు అందించారు. హత్య జరిగిన వెంటనే క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌ను రంగంలోకి దింపామని, ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసి అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు చేపడుతున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా ఎస్పీ వెంట ఒంగోలు డీఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఒంగోలు రూరల్ సీఐ శేషగిరిరావు, మద్దిపాడు ఎస్ఐ వెంకట సూర్య, కొత్తపట్నం ఎస్ఐ సుధాకర్, నాగులుప్పలపాడు ఎస్ఐ మహేంద్ర ఉన్నారు.

# అధైర్య పడొద్దు కండరాల పెరుగుదల వ్యాధి బాలుని కుటుంబానికి కలెక్టర్ రాజాబాబు భరోసా





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 17)

అరుదైన కండరాల అసాధారణ పెరుగుదల వ్యాధితో బాధపడుతూ నడవలేని స్థితిలో వీల్ చైర్ కు పరిమితమైన ఆ బాలుడిని చూసి జిల్లా కలెక్టర్ .పి.రాజాబాబు చలించిపోయారు. బాలుని పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అవసరమైన సహాయం అందేలా చూస్తామని భరోసా ఇచ్చారు. సంతమాగులూరు మండలం కొప్పెరం గ్రామం నుంచి సహాయం కోసం సోమవారం కలెక్టరేట్లో ' మీకోసం ' కార్యక్రమానికి వచ్చిన ఆ బాలుని పేరు వల్లెపు పవన్ కిషోర్. వయస్సు 11 సంవత్సరాలు. ఆరేళ్ల వయసులోనే ఈ అరుదైన వ్యాధి బారిన పడినట్లు తల్లిదండ్రులు తెలిపారు. అసాధారణ స్థాయిలో వయసుకు మించి కండరాలు పెరుగుతున్నాయని, ఫలితంగా తన పని తాను చేసుకోలేని స్థితిలో ఉన్నాడని, తన బిడ్డ ఆరోగ్యాన్ని సాధారణ స్థితికి తీసుకొచ్చేందుకు అవసరమైన సహాయం చేయాలని బాలుని తల్లిదండ్రులు వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి కలెక్టర్ ను కోరారు. తమ స్థాయికి మించి ఇప్పటికే రూ.7 లక్షలను వైద్యం కోసం ఖర్చు చేసామన్నారు. దీనితో బాలుని ఆరోగ్య పరిస్థితిపై డిఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు ద్వారా కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. జన్యులోపం వలన ఈ పరిస్థితి వచ్చిందని, నయం చేసేందుకు రూ.26 కోట్ల ఖరీదైన ఇంజక్షన్ చేయాల్సి ఉంటుందన్నారు. దీని పై కలెక్టర్ స్పందిస్తూ బాలుని పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా వెల్లూరులోని క్రిస్టియన్ మెడికల్ కాలేజీలో కూడా ఫిజియోతెరపి చేయించేలా చూడాలని చెప్పారు. ప్రభుత్వం తరపున అవసరమైన సహాయం చేసేలా చూస్తామని బాలుని తల్లిదండ్రులకు కలెక్టర్ భరోసా ఇచ్చారు.

# ఉత్తమ మండల విద్యాశాఖ అధికారి గిరిధర్ శర్మకు ఘన సన్మానం



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 17)

గిద్దలూరు పట్టణానికి చెందిన వారణాసి గిరిధర్ శర్మ ప్రస్తుతం రాచర్ల మండల విద్యాశాఖ అధికారిగా పనిచేస్తూ 80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మార్కాపురం జిల్లా గౌరవ కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ మండల విద్యాశాఖ అధికారిగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గిద్దలూరు హై స్కూల్ ప్లస్ ప్రిన్సిపాల్ సిద్దేశ్వర శర్మ ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బంది అందరూ కలిసి శాలువ, పూలమాల, గిఫ్ట్‌తో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా సిద్దేశ్వర శర్మ మాట్లాడుతూ గిరిధర్ శర్మ సేవలు అభినందనీయమని ప్రశంసించారు. ఎన్‌సిసి ఆఫీసర్ డాక్టర్ మొగ్రి పిచ్చయ్య మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయులందరితో స్నేహపూర్వక వాతావరణంతో పనిచేయిస్తూ రాచర్ల మండలాన్ని అన్ని విషయాల్లో ముందు వరుసలో నిలుపారన్నారు. ఈ కార్యక్రమంలో బాల గురవయ్య, స్వామి కుమార్, విజయరాజు, శ్రీరామిరెడ్డి, సగీర్, పీరయ్య, శోభారాణి మరియం బీబీ, ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# ఉమెన్ కళాశాలలో ఘనంగా బీటెక్ ప్రథమ సంవత్సరం విద్యార్థినుల పరిచయ కార్యక్రమం









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 17)

బీటెక్ ప్రథమ సంవత్సరం విద్యార్థినులకు కళాశాల విద్యా వాతావరణం, బోధనా విధానం, నియమ నిబంధనలు, విద్యా అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్‌లో ఉన్నత కెరీర్ అవకాశాల పై అవగాహన కల్పించే ఉద్దేశంతో ఏడుగుండ్లపాడులోని హర్షిణి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ కళాశాలలో విద్యార్థుల పరిచయ కార్యక్రమంలో భాగంగా పరిచయ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్, కార్యదర్శి, కరస్పాండెంట్ గోరంట్ల కవిత, డైరెక్టర్ గోరంట్ల హర్షిత్, డీన్ దాడి ఆంజనేయులు, జీఎం శివరామ్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె సుధీర్ చక్రవర్తి, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొని నూతన విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ బీటెక్ విద్యార్థినుల జీవితంలో ప్రథమ సంవత్సరం ఎంతో కీలకమైన దశ. నూతన విద్యా వాతావరణానికి అలవాటు పడుతూ క్రమశిక్షణతో చదువు పై ప్రత్యేక దృష్టి సారించాలి. కళాశాలలో అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక సదుపాయాలు, ప్రయోగశాలలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, ఇతర అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. విద్యార్థినులు కేవలం ఉద్యోగం సాధించడమే లక్ష్యంగా కాకుండా, సాంకేతిక పరిజ్ఞానం, సృజనాత్మక ఆలోచన మరియు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుని భవిష్యత్తులో సాంకేతిక రంగంలో ఉన్నత స్థాయికి ఎదగాలి" అని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ కళాశాల జీవితంలోకి అడుగుపెడుతున్న ప్రతి విద్యార్థినికి ఈ పరిచయ కార్యక్రమం ఒక మంచి ప్రారంభం. మొదటి సంవత్సరం నుంచే క్రమశిక్షణ, సమయపాలన, నైతిక విలువలు, సాంకేతిక నైపుణ్యాలను అలవరచుకోవాలి. తరగతి గది విద్యతో పాటు సంభాషణా నైపుణ్యాలు, ప్రాయోగిక పరిజ్ఞానం, సమిష్టి కృషి, సమస్య పరిష్కార సామర్థ్యాలను పెంపొందించుకోవాలి. ప్రతి విద్యార్థినిలోని ప్రతిభను గుర్తించి, ఆమెను విద్యాపరంగా, వృత్తిపరంగా ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కళాశాల యాజమాన్యం అన్ని విధాలా సహకరిస్తుంది అని తెలిపారు. పరిచయ కార్యక్రమంలో భాగంగా నూతన విద్యార్థినులకు కళాశాల విద్యా విధానం, వివిధ విభాగాల వివరాలు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, విద్యార్థి సంక్షేమ కార్యక్రమాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణ, ఉద్యోగ నియామక అవకాశాలు, కళాశాల క్రమశిక్షణా నియమాలు, విద్యార్థుల కోసం నిర్వహించే వివిధ విద్యా, సహపాఠ్య కార్యక్రమాల పై సమగ్ర అవగాహన కల్పించారు. అలాగే విద్యార్థినులు తమ విద్యా ప్రయాణంలో ఎదురయ్యే అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం, తమ ప్రతిభను గుర్తించి నిరంతరం అభివృద్ధి చేసుకోవడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడం, సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడం వంటి అంశాలపై అధ్యాపకులు మార్గదర్శనం చేశారు. ఈ పరిచయ కార్యక్రమం నూతన బీటెక్ విద్యార్థినుల్లో ఎంతో ఉత్సాహాన్ని నింపడంతో పాటు, కళాశాలపై అవగాహన పెంచింది. విద్యార్థినులు తమ ఉన్నత విద్యా లక్ష్యాలను నిర్దేశించుకుని, భవిష్యత్ కెరీర్‌కు బలమైన పునాది వేసుకునేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడింది. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, డీన్, జీఎం, అధ్యాపకులు మరియు బోధనేతర సిబ్బందికి నూతన విద్యార్థినులు కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల యాజమాన్యం నూతన బీటెక్ విద్యార్థినులందరికీ విజయవంతమైన విద్యా ప్రయాణం మరియు ఉజ్వల భవిష్యత్తు కోసం శుభాకాంక్షలు తెలియజేసింది.

# క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి ఏడాది విద్యార్థులకు స్వాగత కార్యక్రమం

## హాజరైన విద్యార్థులు, తల్లిదండ్రులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 17)

ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి ఏడాది విద్యార్థులకు నిర్వహించే స్వాగత కార్యక్రమం (ఇనాగురేషన్) సోమవారం ఘనంగా నిర్వహించారు. కళాశాలలోని రామానుజన్ సెమినార్ హాలులో కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి తెలిపారు. కౌన్సిలింగ్ ద్వారా క్విస్ కళాశాలను ఎంచుకున్న విద్యార్థులకు ఈ స్వాగత కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి దేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్విస్ కళాశాలను ఎంచుకున్న వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. క్విస్ కాలేజిలో చేరాలి అనుకోవడం ఒక గొప్ప ఆలోచన అని ఈ సందర్భంగా అన్నారు. ఛైర్మన్ సూర్య కల్యాణ్ చక్రవర్తి గారు ఒక గొప్ప విజన్‌తో ప్రకాశం జిల్లా వాసులకు మంచి చేయాలనే ఉద్దేశంతో ఈ కళాశాలను ప్రారంభించారని గుర్తు చేసుకున్నారు. ప్రకాశం జిల్లాలోనే ది బెస్ట్ ఎడ్యుకేషన్‌ని క్విస్‌లో అందిస్తున్నామన్నారు. 29 ఏళ్లుగా ఇండస్ట్రియల్ స్టాండర్డ్స్ కి అనుకూలంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏటా ప్లేస్మెంట్స్ కూడా అద్భుతంగా ఉన్నాయని గుర్తు చేశారు. ప్రాక్టికల్‌గా, విద్యార్థులే ప్రాజెక్టులు చేసే విధంగా ఎకో సిస్టమ్‌ని డెవలప్ చేశామని అన్నారు. ఎంతోమంది ఎంట్రప్రెన్యూర్లుగా మారారని చెప్పారు. ఈ ఏడాది క్విస్ క్యాంపస్ నుంచి 10 స్టార్టప్‌లు ప్రారంభించామని, అలాంటి వసతులను, అవకాశాలను క్విస్ కళాశాల అపారం అని చెప్పారు. కేవలం నాలుగో సంవత్సరంలో మాత్రమే కాకుండా మొదటి ఏడాది నుంచే ప్రతి అంశంలో అద్భుతమైన బోధన విధానాలు ఉన్నాయని చెప్పారు. చదువుతో పాటు ఎన్ ఎస్ ఎస్, ఎన్ సీసీ, స్పోర్ట్స్, యోగా, కల్చర్స్ లో కూడా విద్యార్థులు ఎన్నో మెడల్స్ సాధించారని అన్నారు. ఈ నాలుగేళ్ళు సక్రమంగా వినియోగించుకుని అద్భుతాలు సృష్టించాలని సూచించారు. క్విస్ ఫ్యాకల్టీ, అడ్మినిస్ట్రేషన్ దానికి ఎప్పుడూ మీ అందరికీ సహకరిస్తుందని గాయత్రి దేవి ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం మాట్లాడిన శ్రీ నిడమానూరి ఎడ్యుకేషనల్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ చెంచు ప్రసాద్ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఆశయాల సాధన కోసం, ఎన్నో ఆశలతో, జీవితంలో ఉన్నతంగా ఎదగాలని గట్టి నమ్మకంతో క్విస్ ఇన్ స్టిట్యూట్స్ ని ఎంచుకున్నందుకు విద్యార్థులను ఆయన అభినందించారు. భవిష్యత్తులో భారతదేశం అవకాశాల గనిగా ఎదగబోతుంది. మీ అందరికీ అపారమైన అవకాశాలు ఉన్నాయని అన్నారు. దానికి తగినట్లుగా భవిష్యత్తును మలుచుకోవాలని ఆయన సూచించారు. క్విస్ కళాశాలలో ఫండమెంటల్స్ నుంచి ప్రతి సబ్జెక్ట్ ను అద్భుతంగా బోధిస్తామని, విద్యార్థికి ప్రాక్టికల్ నాలెడ్జ్ కి కావాల్సిన అన్ని సదుపాయాలు క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉన్నాయని ప్రిన్సిపల్ డాక్టర్ వైవి హనుమంతరావు అన్నారు. ఈ కార్యక్రమానికి మొదటి ఏడాది హెచ్ వోడీ డాక్టర్ గంట శ్రీనివాసరావు కన్వీనర్ గా వ్యవహరించారు. కార్యక్రమంలో వివిధ విభాగాల హెచ్ వోడీలు, డీన్‌లు, డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు




# పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారం పై నిర్లక్ష్యం వీడండి జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత ఆదేశం

క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా అర్జీదారులకు పూర్తి సంతృప్తికరమైన న్యాయం జరగాలి

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 185 అర్జీల స్వీకరణ






(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఆగస్టు 17)

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా ప్రజల నుంచి వచ్చిన అర్జీలను అధికారులు ప్రత్యేక చొరవతో, అత్యంత వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలాలు, క్షేత్రస్థాయిలో పరిష్కరించదగిన సమస్యలను అధికారులు నేరుగా పరిశీలించి, అర్జీదారుల సమక్షంలోనే పారదర్శకంగా పరిష్కరించాలని పేర్కొన్నారు. ఒకే సమస్యపై ప్రజలు పదేపదే కలెక్టరేట్ చుట్టూ తిరిగే పరిస్థితి రాకూడదని, రీ ఓపెన్ అర్జీలు రాకుండా చూడాల్సిన పూర్తి బాధ్యత రెవెన్యూ అధికారుల పైనే ఉందని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను సరిచూసుకొని వాటి పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలన్నారు. గత రెండు వారాలుగా వెలుగొండ ప్రాజెక్ట్ సంబంధించి ఆర్ అండ్ ఆర్ పరిహారం పై ఎక్కువ అర్జీలు వస్తున్నాయని వీటిని న్యాయబద్ధంగా పరిష్కరించాలని తెలిపారు. స్వీకరించిన అర్జీల్లో సింహభాగం రెవెన్యూ శాఖకు సంబంధించినవే ఉన్నందున, రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అధికారులు బాధ్యతాయుతంగా స్పందించి నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలన్నారు. ప్రజల సంతృప్తే ధ్యేయంగా అధికారులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో వివిధ సమస్యలపై మొత్తం 185 అర్జీలు నమోదయ్యాయి. వీటిలో రెవెన్యూ సంబంధిత అర్జీలు 131 కాగా ఇతర శాఖల సంబంధిత అర్జీలు 54 వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, కనిగిరి ఆర్డీవో అజయ్ కుమార్, వీబీజీ రామ్ జీ ఏపీడీ నిర్మలా దేవి, ఎల్‌డీఎం షాహీర్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఆగస్టు 17)

పొన్నలూరు మండలంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని మంగళవారం తాసిల్దార్ పుల్లారావు తెలిపారు. మండలంలోని వేంపాడు ఉప్పలదిన్నె గ్రామ పరిధిలోగల ఇసుకరించెలను రెవిన్యూ, ఎస్ఐ సత్యనారాయణ, పంచాయతీరాజ్, మైనింగ్ అధికారులతో కలిసి పరిశీలించానన్నారు. ఇసుక గృహ అవసరాలకు కాకుండా వ్యాపార రీత్యా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మాన్యువల్ స్కావెంజర్ల సర్వే ప్రక్రియ పర్యవేక్షణకు జిల్లా సర్వే కమిటీ ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఆగస్టు 17)

మార్కాపురం జిల్లాలో మాన్యువల్ స్కావెంజర్ల సర్వే ప్రక్రియను జిల్లా స్థాయిలో పర్యవేక్షించడం కోసం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన 'జిల్లా సర్వే కమిటీ'ని ఏర్పాటు చేయడం జరుగుతోంది. మాన్యువల్ స్కావెంజర్లు నివసించే ప్రాంతాలలో అవగాహన ప్రచారం కల్పించడం, స్థానిక వార్తాపత్రికల ద్వారా సర్వే వివరాలను ప్రచారం చేయడం, జిల్లాలోని అన్ని పట్టణాలు, నగరాలు, గ్రామాల మాన్యువల్ స్కావెంజర్ల తుది జాబితాను ఆమోదించి ప్రచురించడం, అలాగే వారి పునరావాసం, సంక్షేమం కోసం ఈ కమిటీ పనిచేస్తుంది. ఈ సర్వే, సంక్షేమ కార్యక్రమాలలో భాగస్వామ్యం వహించేందుకు విజిలెన్స్ కమిటీ నామినేషన్ల కోసం దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి. మాన్యువల్ స్కావెంజర్లు , సఫాయి కర్మచారీల సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రభుత్వేతర (స్వచ్ఛంద) సంస్థల నుంచి ఇద్దరు ప్రతినిధులు. కమ్యూనిటీకి చెందిన ఇద్దరు ప్రతినిధులు (వీరిలో ఒకరు తప్పనిసరిగా మహిళ అయి ఉండాలి). మొత్తం నలుగురు సభ్యులను కమిటీలోకి ఎంపిక చేయడానికి ప్రతిపాదనలు ఆహ్వానిస్తున్నట్లు మార్కాపురం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్ లక్ష్మా నాయక్ తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు 22.08.2026 సాయంత్రం 5 గంటలలోపు తమ దరఖాస్తులను ఒంగోలులోని ప్రగతి భవన్‌లో ఉన్న డిప్యూటీ డైరెక్టర్, సాంఘిక సంక్షేమశాఖ కార్యాలయంలో మార్కాపురం (సహాయ సాంఘిక సంక్షేమ అధికారి వారి కార్యాలయం ఆర్డీవో ఆఫీస్ పక్కన మార్కాపురం) కార్యాలయంలో సమర్పించాలన్నారు.

జతపరచవలసిన పత్రాలు :

కుల ధ్రువీకరణ పత్రం, విద్యార్హత పత్రాలు, చిరునామా ఆధారాలు (ఆధార్ కార్డు, ఓటరు ఐడీ), ఒక పాస్‌పోర్ట్ సైజు ఫోటో, సంస్థ ప్రతినిధులైతే, సఫాయి కర్మచారీల సంక్షేమం కోసం పనిచేస్తున్నట్లు ధ్రువీకరించే పత్రాలు, నిర్ణీత గడువు ముగిసిన తర్వాత వచ్చిన దరఖాస్తులు ఎట్టి పరిస్థితుల్లోనూ స్వీకరించబడవని స్పష్టం చేశారు.

## ప్రజా ఫిర్యాదుల పై తక్షణమే విచారణ చేపట్టి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలి

### ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు

### ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమానికి 68 ఫిర్యాదులు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 17)

జిల్లా ఫిర్యాదుల సమస్యలను నేరుగా తెలుసుకొని, వారి ఫిర్యాదులకు సత్వర పరిష్కారం అందించాలనే ఉద్దేశంతో సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు, పోలీస్ అధికారులు ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (మీకోసం)ను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదిదారులు తమ సమస్యలను జిల్లా ఎస్పీకి వివరించి, సంబంధిత వ్రాతపూర్వక అర్జీలను అందించి, ఫిర్యాదుదారులతో అధికారులు ముఖాముఖిగా మాట్లాడి, వారి సమస్యల పూర్తి వివరాలను, వారి ఫిర్యాదుల నేపథ్యాన్ని తెలుసుకొని, వాటిని చట్టపరంగా త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అందిన ప్రతి ఫిర్యాదును జిల్లా ఎస్పీ పరిశీలించి, సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడారు. ప్రతి ఫిర్యాదుపై తక్షణమే విచారణ చేపట్టి, చట్టపరమైన నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకొని బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. "మీకోసం" కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల విషయంలో ఎలాంటి అలసత్వం చూపకుండా, నిర్ణీత గడువులోనే పరిష్కారం అందించాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఫిర్యాదు చేయడానికి వచ్చే వృద్ధులు, నడవలేని పరిస్థితిలో ఉన్నవారి సమస్యలను ప్రత్యేకంగా పరిశీలనలోకి తీసుకొని, సంఘటన స్థలాలను సందర్శించి చట్టప్రకారం సత్వర న్యాయం అందించాలని పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ సూచించారు. అలాగే జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని ప్రజలు తమ ఫిర్యాదులను సమీపంలోని పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలు, సబ్-డివిజన్ కార్యాలయాల్లో కూడా అందజేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా సివిల్, భూ, ఆర్థిక తగాదాలు, చీటింగ్, అత్తరింటి వేధింపులు, తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో సింగరాయకొండ సీఐ శ్రీహరి, కొండేపి సీఐ రమణయ్య, అద్దంకి రూరల్ సీఐ మల్లికార్జున రావు, ప్యానెల్ అడ్వొకేట్ బి.బాలాజీ సింగ్, సమస్యల పరిష్కార వేదిక ఎస్సై యాస్మిన్, సిబ్బంది పాల్గొన్నారు.

## పీజీఆర్ఎస్ పై ప్రజల్లో సానుకూల స్పందన పెంపొందించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, ఆగస్టు 17)

ప్రజా సమస్యల పరిష్కారంలో నాణ్యత, పారదర్శకతతో పాటు ప్రజల్లో నమ్మకాన్ని, సానుకూల స్పందనను పెంపొందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సభాభవన్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, జేసీ డాక్టర్ నిధి మీనాతో కలిసి ప్రజల నుంచి నేరుగా వినతిపత్రాలు స్వీకరించారు. అనంతరం పిజిఆర్ఎస్ ద్వారా అందిన ఫిర్యాదుల పరిష్కారంలో పెండెన్సీ పై అధికారులతో జిల్లా కలెక్టర్ సుమీక్షించారు. ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవ పరిస్థితులను తెలుసుకున్న తర్వాతే తగిన పరిష్కారం చూపాలని సూచించారు. అర్జీల పరిష్కారంలో జాప్యానికి తావులేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. పిజిఆర్ఎస్ వ్యవస్థపై అధికారులు పారదర్శకంగా వ్యవహరిస్తూ ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన ఫిర్యాదుల పట్ల పరిష్కార నివేదిక అందివ్వడంలో గ్రీవెన్స్ రిడ్రెసల్ అథారిటీ బాధ్య అధికారులు పొంతనలేని సమాధానాలు అర్జీదారులకు అందివ్వకూడదని, అర్జీదారుడు అందించే ఫిర్యాదుకు సరైన, సూటి సమాధానం ఇవ్వాలన్నారు. ప్రజల్లో పీజీఆర్ఎస్ ద్వారా పరిష్కరించిన ఫిర్యాదులపై ప్రజల అభిప్రాయం ప్రభుత్వానికి ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పీజీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్‌లను తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు. అలాగే ప్రజలు తమ ఫిర్యాదుల స్థితిగతులను టోల్‌ఫ్రీ నంబర్ 1100కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. తహసీల్దార్లు, శాఖాధిపతులు, పీజీఆర్ఎస్ సిబ్బంది ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. ఈ విషయంలో తహసీల్దార్లు, శాఖాధిపతులు ఎల్లపుడు పైస్థాయి అధికారులు, పిజిఆర్ఎస్ సిబ్బంది, ఫిర్యాదుదారులు సమాచారం అందిపుచ్చుకునేలా అందుబాటులో ఉండాలని, ఎక్కడా కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా చేసుకోవాలన్నారు. కార్యాలయ వ్యవస్థను పదిలం చేయడంలో ప్రధాన భూమిక పోషించాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ-ఆఫీస్ విధానాన్ని ఖచ్చితంగా అమలయ్యేలా సంబంధిత శాఖల జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అన్ని శాఖలు జిల్లా స్థాయి కార్యాలయం నుండి మండల, గ్రామ స్థాయి కార్యాలయాల వరకు అఫీషియల్ కరస్పాండెన్స్, ఉత్తర ప్రత్యుత్తరాలు, జీవోలు, మెమోలు, అన్ని రకాల కార్యకలాపాలకు సంబంధించి ప్రతి డాక్యుమెంట్‌ను ఆన్‌లైన్‌లో అప్ లోడ్ చేయాలన్నారు. ఎల్‌నినో ప్రభావంతో వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ చర్యలు, ఈ ఖరీఫ్ సీజన్‌లో ప్రత్యామ్నాయ సాగు విధానాలపై జిల్లా ప్రజలు, రైతుల్లో అవగాహన పెంచాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇందుకోసం నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో మల్లికార్జునుడు, జెడ్పీ సీఈవో సుబ్రహ్మణ్యం, డిప్యూటీ కలెక్టర్ రంగస్వామి, డీఆర్డీఏ పీడీ రాజ్యలక్ష్మి, సమగ్ర శిక్ష ఏపీసీ అనురాధ, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి యిలాకాలో అంబేద్కర్ విగ్రహం నిర్బందం

ఒంగోలు కలెక్టర్‌కు ఫిర్యాదు
కలెక్టరేట్ ముందు దళితుల నిరసన
అంబేద్కర్ విగ్రహాన్ని అరెస్ట్ చేయించిన
దర్శి డిఎస్పీ, అద్దంకి ఆర్‌డిఓలను సస్పెండ్ చేయాలి
దళిత నేత నీలం నాగేంద్రరావు డిమాండ్






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 17)

విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ యిలాకాలో అంబేద్కర్ విగ్రహన్ని అరెస్టు చేయించి జె పంగులూరు మండల తహశీల్దార్ కార్యాలయంలో నిర్బందించిన దర్శి డిఎస్పీ, అద్దంకి ఆర్‌డిఓ, జె పంగులూరు తహశీల్దార్ ను అరెస్టు చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి నీలం నాగేంద్రం డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ముందు పివి రావు మాల మహానాడు ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పులను ఉల్లంఘించి జాతీయ రహదారులపై కూడా బిజేపి వాజ్ పేయి, ఎన్‌టిఆర్, మాజీ ముఖ్యమంత్రి కోణిజేటి రోశయ్య విగ్రహలను ఏర్పాటు చేస్తే చోద్యం చూస్తున్న ప్రకాశం జిల్లా పోలీస్, రెవిన్యూ అధికారులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహలు పల్లెటూర్లులో ప్రభుత్వ స్థలాలలో ఏర్పాటు చేసుకున్న అంబేద్కర్ విగ్రహలను అరెస్టు చేస్తున్నరన్నారు. విద్యుత్శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్న అద్దంకి నియోజకవర్గంలోని జె పంగులూరు మండలం, నూజిళ్ళపల్లి గ్రామ దళితులు డొంక పోరంబోకు స్థలంలో ఏర్పాటు చేసుకున్న అంబేద్కర్ విగ్రహన్ని దర్శి డిఎస్పీ బాల మురళీకృష్ణ, అద్దంకి సిఐ సుబ్బరాజు, అద్దంకి అర్‌డిఓ విజయ జ్యోతి కుమారి, జె పంగులూరు తహశీల్దార్ సింగరావులు అక్రమంగా అంబేద్కర్ విగ్రహన్ని అరెస్టు చేసి జె పంగులూరు తహశీల్దార్ కార్యాలయములో నిర్బందించారన్నారు. అంబేద్కర్ విగ్రహన్ని అక్రమంగా అరెస్టు చేయించి రాజ్యాంగ నిర్మాతకు రహదారి పై స్థానం లేదని కూటమి ప్రభుత్వ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ నిరూపించారన్నారు. ఈ సంఘటన జరిగి 10 రోజులైన ప్రకాశం జిల్లా కలెక్టర్, ఎస్పీలకు చలనం లేదన్నారు. ఈ నెల 10వ తేదీన కలెక్టరేట్ ముందు నూజిళ్ళపల్లి దళితులు పెద్ద ఎత్తున ఆందోళన చేసి జిల్లా కలెక్టర్ రాజబాబును కలిసి ఫిర్యాదు చేయగా దర్శి డిఎస్పీ, అద్దంకి ఆర్‌డిఓ లను పంపించి సమస్య పరిష్కారిస్తామని చెప్పారన్నారు. వారం రోజులు గడిచిన గాని కలెక్టర్ హామీ కార్యరూపం దాల్చలేదన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్న ప్రకాశం జిల్లా కలెక్టర్, ఎస్పీలు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం దళితులు ఏర్పాటు చేసుకొనే " స్వాతంత్ర్యాన్ని" కూడా విద్యుత్ మంత్రి ఆదేశాలతో పరిరక్షించలేకపోయారన్నారు.

విదేశాలలో కూడా ప్రపంచ మేధావి అంబేద్కర్ విగ్రహలను ఏర్పాటు చేసుకొని గౌరవిస్తుంటే ప్రకాశం జిల్లాలో మాత్రం అంబేద్కర్ ను అంటరాని వాడిగా చూస్తు అంబేద్కర్ విగ్రహ స్థాపనను కూటమి ప్రభుత్వం డిఎస్పీ, ఆర్‌డిఓ, తహశీల్దార్లు అడ్డుకొని అక్రమంగా నిర్బందించడం అంబేద్కర్ ను అవమానించడమే అన్నారు. అందోళన తరువాత సోమవారం మధ్యాహ్నం ఎస్సీ, ఎస్టీ గ్రీవెన్స్ సెల్లో జిల్లా కలెక్టర్ రాజాబాబును కలిసి నూజిళ్ళపల్లి గ్రామాన్ని ఎస్పీతో కలిసి సందర్శించాలని అంబేద్కర్ విగ్రహం, కాలనీ అర్చి ఏర్పాటు చేయాలని నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. 2 రోజుల్లో డిఎస్పీ, ఆర్‌డిఓలను పంపించి సమస్యను పరిష్కారిస్తామని మరలా కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ ను కలిసిన వారిలో కెవిపియస్ జిల్లా కార్యదర్శి రఘురామ్, నీలం మాల సభ కన్వీనర్ మేడికొండ మురళీ, పివి రావు, మాల మహానాడు నాయకులు దారా అంజయ్య, కాకుమాను రవి, పత్రా బంగారం, కరుణాకర్ తదితరులు ఉన్నారు.

## ఆ గంజాయి పోలీసులది కాదు.. దొంగలది

### డిఎస్పీ బాలమురళీకృష్ణ

ఎస్ఐ లను చూసి గంజాయి విడిచి వెళ్లిన దొంగ
వాటిని స్వాధీనం చేసుకున్న ఎస్ఐలు
వారిని పట్టుకునే క్రమంలో ప్రమాదం




(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఆగస్టు 17)

బల్లికురవ, సంతమాగులూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన పలు దొంగతనం కేసులను తక్కువ వ్యవధిలో ఛేదించినట్లు అద్దంకి డీఎస్పీ బాల మురళీకృష్ణ తెలిపారు. ఈ క్రమంలో ఆదివారం ఈర్ల గంగమ్మ తల్లిని దర్శించుకుని వస్తున్న పోలీసులకు ధర్మవరం గ్రామ శివారులో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించాడని తెలిపారు. పోలీసులు తమ ప్రైవేటు వాహనాన్ని అతడి వద్ద ఆపేందుకు ప్రయత్నించగా, అతడు తన వద్ద ఉన్న గంజాయి ప్యాకెట్, బీరు బాటిళ్లను అక్కడే పడేసి అద్దంకి వైపు పరారయ్యాడన్నారు. పోలీసులు వాటిని స్వాధీనం చేసుకుని నిందితుడిని వెంబడించారని చెప్పారు. నిందితుడిని పట్టుకునే క్రమంలో అద్దంకి మండలం శంకవరప్పాడు వద్ద పోలీసు వాహనం అదుపుతప్పి ఓ ఆటోను ఢీకొట్టిందన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే ఎస్సైలు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి, గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారని డీఎస్పీ బాల మురళీకృష్ణ తెలిపారు. నిందితుడిని పట్టుకునే క్రమంలోనే ఈ ప్రమాదం జరిగినట్లు ఆయన వెల్లడించారు. ప్రజలను రక్షించే పోలీసులపై రాజకీయాన్ని ఆపాదించడం సరికాదని డిఎస్పి సూచించారు.

## పీజీఆర్ఎస్ ఫిర్యాదులను అత్యధిక ప్రాధాన్యతతో నిర్ణీత గడువు లోగా చట్ట పరిధిలో పరిష్కరించాలి

### జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్






(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, ఆగస్టు 17)

వైఎస్ఆర్ కడప జిల్లా పోలీస్ కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ పాల్గొని, జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదు దారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. మొత్తం 154 ఫిర్యాదులు పీజీఆర్ఎస్‌కు వచ్చాయి. ఫిర్యాదు దారులకు చట్ట పరిధిలో న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడారు. చట్టపరమైన పరిమితులలో నిర్ణీత గడువులోపు వాటిని పరిష్కరించాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చట్ట పరిధిలో న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. పోలీస్ శాఖ ద్వారా పరిష్కారం అయ్యే ప్రతి ఫిర్యాదును ప్రజలు స్వేచ్ఛగా మా దృష్టికి తీసుకురావాలని కోరుతున్నామన్నారు. ప్రజల నుండి అందిన సదరు ఫిర్యాదులను నిర్ణీత సమయంలో చట్ట పరిధిలో పరిష్కరిస్తాం. ఈ కార్యక్రమంలో వివిధ సమస్యల పై ప్రజలు తమ వినతులను విన్నవించుకున్నారు. వాటి పై సంబంధిత పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ నేరుగా మాట్లాడి సమస్యను చట్టపరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమం లో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కె ప్రకాష్ బాబు, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ ఎన్ సుధాకర్, డిటిసి డిఎస్పీ అబ్దుల్ కరీం, పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## మండలంలో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్స్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం




(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగస్టు 17)
కంభం మండలంలో ఖాళీగా ఉన్న అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్స్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి టి. అబ్దుల్ సత్తార్ తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జంగంగుంట్ల - సోషల్ స్టడీస్ స్కూల్ అసిస్టెంట్ (అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్స్) 1 పోస్టు, జడ్పీ హైస్కూల్ ఎల్కోట-బయోలాజికల్ సైన్స్ అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్స్-1 పోస్టు, గవర్నమెంట్ హైస్కూల్ కంభం-స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీష్) అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్స్-1 పోస్టు, గవర్నమెంట్ హై స్కూల్ కంభం-స్కూల్ అసిస్టెంట్ (బయోలాజికల్ సైన్స్) అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్స్ 1 పోస్టు, గవర్నమెంట్ హై స్కూల్ కంభం-స్కూల్ అసిస్టెంట్ (సోషల్ స్టడీస్-ఉర్దూ మీడియం) అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్స్-1 పోస్టు, గవర్నమెంట్ హైస్కూల్ కంభం-స్కూల్ అసిస్టెంట్ (ఉర్దూ)అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్స్-1 పోస్టు, గవర్నమెంట్ హై స్కూల్ కంభం-స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ సైన్స్ ఉర్దూ) అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్స్-1 పోస్టు,
డిగ్రీ , బిఈడి, టెట్ క్వాలిఫైడ్ అభ్యర్థులు తమ దరఖాస్తులను సంబంధిత విద్యార్హతల ధ్రువపత్రాల ప్రతులతో కలిసి 21.08.2026 లోపు కంభం మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో సమర్పించాల్సిందిగా కోరారు.

## రుణాల రికవరీలో ప్రజలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవు

### ఆర్బీఐ నిబంధనలు కచ్చితంగా పాటించాలి
### కంభం ఎస్ఐ శివకృష్ణారెడ్డి





(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగస్టు 17)
కంభం పట్టణంలోని వివిధ ఎన్‌బీఎఫ్‌సీ (చీదీఖీజ) శాఖలను కంభం ఎస్ఐ శివకృష్ణారెడ్డి సందర్శించి, రుణాల మంజూరు, వసూళ్ల సమయంలో ఆర్బీఐ నిర్దేశించిన ఫెయిర్ ప్రాక్టీసెస్ కోడ్‌ను కచ్చితంగా పాటించాలని సిబ్బందికి సూచించారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ తనిఖీలో రుణాల రికవరీ సమయంలో ప్రజలను ఎలాంటి విధంగానూ వేధించకూడదని, బెదిరింపులకు పాల్పడకూడదని ఎస్సై శివ కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. రుణ బకాయిల వసూళ్లలో చట్టబద్ధమైన విధానాలను మాత్రమే అనుసరించాలని సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి గౌరవానికి భంగం కలగకుండా రికవరీ ప్రక్రియ చేపట్టాలని ఎన్‌బీఎఫ్‌సీ సిబ్బందికి సూచించారు. ఆర్బీఐ మార్గదర్శకాలను ఉల్లంఘించే చర్యలకు పాల్పడితే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల ఆధ్వర్యంలో నీటి ట్యాంకు కుళాయిల ఏర్పాటు

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 17)



స్థానికంగా పోలీస్ క్వార్టర్స్ లైన్ లో గల 11వ వార్డు మండల పరిషత్ ఎలిమెంటరీ పాఠశాల నందుగల విద్యార్థులకు తాగునీటి వసతి లేని పరిస్థితిని గమనించి రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల వారి ఆధ్వర్యంలో మాజీ అధ్యక్షులు తుమ్మల సత్యప్రసాద్ సహకారంతో 15 వేల రూపాయల విలువైన వాటర్ ట్యాంక్ ను, త్రాగునీటికి అవసరమైన కుళాయిలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు పఠాన్ నాగూర్ వలి మాట్లాడుతూ పరిశుద్ధమైన త్రాగునీటి ఏర్పాటు ద్వారా, విద్యార్థులు ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడమే గాక, సంతోషకరమైన వాతావరణంలో ఉన్నత విద్యాభ్యాసానికి దోహదపడుతుందని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడం ద్వారా అభివృద్ధి పథంలో నడపాలని కోరారు. భవిష్యత్తులో కూడా పాఠశాలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని మాజీ అధ్యక్షులు సత్యప్రసాద్ తెలిపారు. పాఠశాలకు కావలసిన మౌలిక వసతులు కల్పనలో రోటరీ క్లబ్ ఎప్పుడు కూడా సహకారం అందిస్తున్నందుకు ప్రధానోపాధ్యాయుని విజయలక్ష్మి పండిట్, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి దశరథ్ చౌహన్, ట్రెజరర్ ఆవుల వెంకట వీరాంజనేయులు, సారా స్వరూప, సీనియర్ సభ్యులు కెపి సిద్ధం రాజు, చెరుకూరి నరసింహారావు, సూర్యదేవర నరసింహారావు, చిన్ని సత్యనారాయణ పాల్గొన్నారు.

# బద్వేల్‌లో నిరుపేదలకు, ఆశ్రమాలకు తిరుమల ట్రస్ట్ (బెంగళూరు) ఆర్థిక భరోసా

### తులసి సుధాకర్, సుమలత దంపతుల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు
### వృద్ధాశ్రమం, అనాథాశ్రమానికి తక్షణ సహాయం అందజేత







(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఆగస్టు 17)
బద్వేల్ ప్రాంతంలో గత 15 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద, మధ్యతరగతి విద్యార్థులకు లక్ష రూపాయిలకు పైగా విలువైన విద్యా సామాగ్రిని బెంగళూరులోని తిరుమల ట్రస్ట్ సహకారంతో బద్వేల్‌కు చెందిన తులసి సుధాకర్ ద్వారా ఉచితంగా అందజేస్తున్నారు. అలాగే ఆనంద నిలయం నిరాశ్రయుల వసతి గృహంలో వృద్ధులు కూర్చోవడానికి నీడ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమయంలో, తిరుమల ట్రస్ట్ ద్వారా రూ.40 వేలకు పైగా వ్యయంతో ఒక రేకుల షెడ్డును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ షెడ్డు ప్రస్తుతం ఆశ్రమ వృద్ధులకు విశ్రాంతి తీసుకోవడానికి, భోజనం చేయడానికి ఎంతగానో ఉపయోగపడుతోంది.

**షాలోం అనాథాశ్రమానికి రూ. 30,000 ఆర్థిక సహాయం**

ఆదివారం తిరుమల ట్రస్ట్ బెంగుళూరు కమిటీ ప్రతినిధి తులసి సుధాకర్, ఆయన శ్రీమతి సుమలత గారు బద్వేల్‌లోని 'షాలోం అనాథాశ్రమం'ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకురాలు దేవసుధతో మాట్లాడి, అక్కడ నివాసముంటున్న పిల్లల వసతులు, ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసరా కోల్పోయిన అనాధ పిల్లను అక్కున చేర్చుకొని వారి బాగోగులు చూసుకుంటున్న దేవసుగా సేవలను తులసి సుధాకర్ వారి సతీమణి సుమలత అభినందించారు, ఆసరా కోల్పోయిన అనాధ పిల్లల ఆశ్రమానికి తిరుమల ట్రస్ట్ బెంగళూరు కమిటీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు, అనాథ పిల్లల స్కూల్ యూనిఫాంలు, బియ్యం, నిత్యావసర సరుకుల కొరకు ట్రస్ట్ తరపున తక్షణమే రూ.30,000 అందజేస్తున్నట్లు వారు ప్రకటించారు.

**ఆనంద నిలయం ఆటో ఈఎంఐ చెల్లింపుకు తక్షణ సాయం**

అనంతరం తెలుగు గంగ కాలనీలో ఉన్న 'ఆనంద నిలయం నిరాశ్రయుల వసతి గృహాన్ని' సుధాకర్, సుమలత దంపతులు సందర్శించి, అక్కడ ఆశ్రయం పొందుతున్న వృద్ధులను ఆప్యాయంగా పలకరించారు. ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవికుమార్‌తో సమావేశమై వసతుల గురించి ఆరా తీశారు. ఆశ్రమ అవసరాల కొరకు ఉపయోగిస్తున్న ఆటోకు సంబంధించి ఈఎంఐ కట్టడం భారంగా మారిందని రవికుమార్ తెలియజేయగా, వెంటనే స్పందించిన తిరుమల ట్రస్ట్ ప్రతినిధులు రూ. 22,500 ను ఆన్ లైన్ (ఫోనెప్ ) ద్వారా అప్పటికప్పుడే అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు.

**ప్రముఖులు, ఆర్యవైశ్యుల అభినందనలు**

బద్వేల్ ప్రాంతంలో సుదీర్ఘకాలంగా విద్యా, సామాజిక రంగాల్లో విశేష సేవలందిస్తున్న తిరుమల ట్రస్ట్ ప్రతినిధులను, తులసి సుధాకర్-సుమలత దంపతులను స్థానిక రాజకీయ నాయకులు, ప్రముఖులు, ఆర్యవైశ్యులు, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.

**వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు**

ఈ సేవా కార్యక్రమాల అనంతరం తిరుమల ట్రస్ట్ ప్రతినిధులు సిద్ధవటం రోడ్డులోని సుమిత్ర నగర్‌లో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి మరియు అభయాంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు వల్లంకొండు వెంకటరమణ వారికి స్వామివారి దర్శనం కల్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారికి శాలువాతో సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వల్లంకొండు వెంకటరమణ చేతుల మీదుగా ఆశ్రమానికి 22,500 తిరుమల ట్రస్ట్ ద్వారా అందజేయడం జరిగింది. అనంతరం తిరుమల ట్రస్ట్ తులసి సుధాకర్ మాట్లాడుతూ తిరుమల ట్రస్ట్ బెంగళూరు తమ ఫ్రెండ్స్ అంతా కలిసి గత 15 సంవత్సరాలుగా పేద విద్యార్థులకు విద్యాభ్యాసం కోసం విద్యాసామాగ్రిని అందజేస్తూ అలాగే ఆసరా కోల్పోయిన అనాధ వృద్ధులకు అనాధ పిల్లలకు ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. రాబోవు రోజుల్లో కూడా తిరుమల ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రతి ఒక్కరు ముందుంటారు అన్నారు. ఆశ్రమాన్ని సందర్శించిన తులసి సుధాకర్ వారి సతీమణి సుమలతను విడతల రవికుమార్ శాలవతో సత్కరించి వారి సేవలను కొనియాడుతూ వారు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఎఫ్ఏ1 పరీక్షలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంఈఓ



(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగస్టు 17)
స్థానిక పార్కువీధి ప్రాథమిక పాఠశాలలో సోమవారం నిర్వహించిన నిర్మాణాత్మక మూల్యాంకనం1 (ఎఫ్ఏ 1) పరీక్షలను మండల విద్యాశాఖ అధికారి టి అబ్దుల్ సత్తార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో జరుగుతున్న పరీక్షా విధానాన్ని పరిశీలించిన ఆయన, విద్యార్థులు పరీక్షలను ఏ విధంగా రాస్తున్నారో స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అసెస్‌మెంట్ బుక్‌లెట్లను పరిశీలించిన ఎంఈఓ, ఆయా ప్రశ్నలకు విద్యార్థులు రాసిన సమాధానాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కేవలం పుస్తకాల్లో సమాధానాలు రాయడం మాత్రమే కాకుండా, విద్యార్థులు సాధించిన వాస్తవ అభ్యసన సామర్థ్యాలు, నైపుణ్యాలు ఏ స్థాయిలో ఉన్నాయనే అంశాన్నీ ఆయన పరిశీలించారు. విద్యార్థుల అసెస్‌మెంట్ బుక్‌లెట్లలో నమోదైన సమాధానాలను, ఆయా విద్యార్థుల వాస్తవ నైపుణ్యాలను సరిపోల్చి నిర్ధారించుకున్నారు. పాఠశాల నిర్వహణ, విద్యాభివృద్ధిలో ప్రధానోపాధ్యాయురాలు డి.వి అరుణ కృషిని ప్రశంసించారు. విద్యార్థుల అభ్యసన ఫలితాలను అంచనా వేయడంలో నిర్మాణాత్మక మూల్యాంకనం కీలక పాత్ర పోషిస్తుందని, విద్యార్థులు ఏయే అంశాల్లో మెరుగ్గా రాణిస్తున్నారు, ఏయే అంశాల్లో వారికి అదనపు బోధనా సహకారం అవసరమనే విషయాలను మూల్యాంకనాల ద్వారా గుర్తించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి విద్యార్థి అభ్యసన స్థాయిని నిరంతరం గమనిస్తూ, అవసరమైన చోట ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. పరీక్షల నిర్వహణలో నిబంధనలు, విద్యాశాఖ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని, మూల్యాంకనంలో పారదర్శకతను కొనసాగించాలని ఎంఈఓ సూచించారు. విద్యార్థుల వాస్తవ సామర్థ్యాలు, అభ్యసన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. పాఠశాలలో పరీక్షల నిర్వహణ, విద్యార్థుల హాజరు, అసెస్‌మెంట్ బుక్‌లెట్ల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించిన ఎంఈఓ పాఠశాలలో నిర్వహిస్తున్న మూల్యాంకన ప్రక్రియపై సంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యార్థుల అభ్యసన నైపుణ్యాలను మరింతగా పెంపొందించేలా బోధనా ప్రక్రియను కొనసాగించాలని సూచించారు.



## జగన్నాథపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు అందజేసిన గర్నెపూడి సునీత



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఆగస్టు 17)
పేద విద్యార్థుల సంక్షేమం, శ్రేయస్సు కోరడంలోనే ఉపాధ్యాయ వృత్తికి సార్థకత లభిస్తుందని హెచ్ఎం కశ్శెట్టి జగన్‌బాబు తెలిపారు. మండలంలోని జగన్నాథపుర గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 52 మంది విద్యార్థులకు గర్నెపూడి సునీత ఉచితంగా స్టీల్ భోజనం ప్లేట్లను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగన్‌బాబు మాట్లాడుతూ సుమారు రు 4,200 విలువగల స్టీల్ ప్లేట్లను ఉచితంగా అందించడం అభినందనీయమని కొనియాడారు. సమాజంలో ప్రతి ఒక్కరూతమకు తోచిన రీతిలో సామాజిక సేవను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. సంపాదనలో కొంత భాగాన్ని పేద విద్యార్థులు, సమాజ శ్రేయస్సు కోసం వెచ్చిస్తే ఎంతో ఆత్మతృప్తి కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఎం అనూషతో పాటు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## మరింత సమర్థవంతంగా "స్మార్ట్ కిచెన్ వ్యవస్థ" విస్తరణ

### జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి






(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, ఆగస్టు 17)
ప్రతిరోజూ విద్యార్థులకు శుచికర, రుచికరమైన పోషక విలువలున్న మధ్యాహ్న భోజనాన్ని సకాలంలో అందిస్తూ దేశానికే స్ఫూర్తినిస్తున్న స్మార్ట్ కిచెన్ వ్యవస్థ ద్వారా త్వరలో లక్ష మందికి విస్తరిస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. జిల్లాలో కిచెన్ మేనేజర్లుగా ఎస్‌హెచ్‌జి మహిళల ఆధ్వర్యంలో వినూత్నంగా అమలవుతున్న స్మార్ట్ కిచెన్ వ్యవస్థ.. దేశానికే స్ఫూర్తిగా నిలుస్తున్నందుకు జిల్లా యంత్రాంగం గర్వించదగ్గ విషయం అని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని బోర్డు మీటింగ్ హాలులో "స్మార్ట్ కిచెన్ వ్యవస్థ" ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు, మరింత విస్తృత పరిచేలా చేపట్టిన అదనపు స్మార్ట్ కిచెన్‌ల నిర్మాణ పురోగతి పై సంబంధిత కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సమీక్ష నిర్వహించారు. సమీక్షలో జేసీ డాక్టర్ నిధీమీనా, రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్‌ఎస్ భావన, డిఆర్వో మల్లికార్జునుడు, అన్ని రెవెన్యూ డివిజన్ల ఆర్డీవోలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్మార్ట్ కిచెన్ నిర్వహణ బాధ్యతలను కిచెన్ మేనేజర్లతో పాటు ఈ బృహత్తర కార్యంలో భాగస్వామ్యం అయిన సంబంధిత శాఖల అధికారులందరూ నిబద్ధతతో, బాధ్యతతో వారి బాధ్యతలను నిర్వహించడంతో విద్యార్థులకు పరిశుభ్రమైన, నాణ్యమైన, పోషకాహారం సకాలంలో అందుతోందన్నారు. స్మార్ట్ కిచెన్‌లో తయారవుతున్న భోజనంపై విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి వస్తున్న సానుకూల స్పందన ఆనందాన్ని కలిగిస్తోందన్నారు. ప్రతి విద్యార్థికి కూడా భోజన ప్లేట్ యూనిక్‌గా సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ అంశాలన్నింట్లో కూడా ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి ఎలాంటి జాప్యం లేకుండా పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. జిల్లాలో ప్రస్తుతం 27 స్మార్ట్ కిచెన్ల ద్వారా 864 పాఠశాలల్లో దాదాపు 53 వేల మంది విద్యార్థులకు ప్రతిరోజూ శుచికరమైన రుచికర భోజనం ప్రత్యేక ఫుడ్ ట్రాన్స్ పోర్ట్ వాహనాల ద్వారా అందుతోందన్నారు. త్వరలో జిల్లాలో ప్రతిరోజూ సుమారు లక్ష మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించే మహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని స్మార్ట్ కిచెన్ల నిర్వహణలో భాగంగా శుచిగా, రుచిగా వంట వండడం, సకాలంలో రవాణా, సంతృప్తి స్థాయిలో వడ్డించడం.. మొదలైన అంశాల్లో పనితీరుపై సంబందిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. బాధ్యతతో కూడిన శిక్షణ పొందిన డ్రైవర్ల ద్వారా ఫుడ్ ట్రక్కుల ద్వారా భోజనాన్ని సరఫరా చేయడం జరుగుతోందన్నారు. దేశంలోనే ఏ సంస్థ అమలు చేయని స్థాయిలో అత్యాధునిక సాంకేతికత, పటిష్టమైన నిర్వహణ వ్యవస్థ, నాణ్యత ప్రమాణాలతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ప్రతి అధికారి, ప్రతి శాఖ సమన్వయంతో పనిచేస్తున్న స్మార్ట్ కిచెన్ వ్యవస్థను జాతీయ స్థాయిలో నీతీ ఆయోగ్ నుండి ప్రశంసలతో పాటు దేశానికే స్ఫూర్తిగా నిలిచామన్నారు. ఈ సమావేశంలో డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ రాజ్యలక్ష్మి, సమగ్ర శిక్ష అభియాన్ ఏపీసీ అనురాధ, ఇంజనీరింగ్ శాఖల అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారులు, సివిల్ సప్లై, రవాణా శాఖ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల కోసం పోరాటమే ఏపీయుడబ్ల్యూజె లక్ష్యం

**గాడిపర్తి శ్రీనివాసరావు**

**ఐజేయు అధ్యక్షులు గాడిపర్తి శ్రీనివాసరావు**





(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 17)
ఏపీయుడబ్ల్యూజె 70వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మాచర్ల పట్టణంలోని ఖజూబఫయి ఆధ్వర్యంలో డిమాండ్లతో కూడిన వినతిపత్రం తాసిల్దారు కార్యాలయంలో సమర్పించి, అనంతరం పలు సేవ కార్యక్రమలను ఐజేయు అధ్యక్షులు గాడిపర్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా గాడిపర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏపీయుడబ్ల్యూజె రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, గౌరవం కోసం నిరంతరం కృషి చేస్తున్న సంఘంగా నిలిచిందన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం, జర్నలిస్టుల సంక్షేమ పథకాలు, అక్రిడిటేషన్లు, భద్రత, వృత్తిపరమైన హక్కులు, పని పరిస్థితులకు సంబంధించిన అంశాలపై యూనియన్ నిరంతరం పోరాటాలు, ఉద్యమాలు నిర్వహిస్తోందన్నారు.ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభంగా భావించే జర్నలిస్టులు ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, అలాంటి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఒక సంఘటిత వేదికగా ఏపీయుడబ్ల్యూజె పనిచేస్తోందని తెలిపారు. జర్నలిస్టులపై ఒత్తిళ్లు, దాడులు జరిగిన సందర్భాల్లో వారికి అండగా నిలిచి, వృత్తి స్వేచ్ఛను కాపాడేందుకు యూనియన్ పోరాడుతోందన్నారు.జర్నలిస్టుల హక్కుల కోసం పోరాటంతో పాటు సమాజం పట్ల సామాజిక బాధ్యతను కూడా నిర్వర్తించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అందులో భాగంగానే ఏపీయుడబ్ల్యూజె 70వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్వామి వివేకానంద సేవ ఆశ్రమంలో అనాధలకు వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అనంతరం పాత్రికేయ వృత్తిలో ఎన్నో సంవత్సరాలుగా సేవలందించిన సీనియర్ పాత్రికేయులు గొల్ల పుల్లయ్యని ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిగ్ టీవీ జానీ, ఏబీఎన్ సాయి, ఎన్టివి అక్బర్, వై రామచంద్రరెడ్డి, మహా టీవీ గణేష్, 99 టీవీ కరిముల్లా, ఆంధ్రజ్యోతి రవి, ఆది విష్ణు యాదవ్, బత్తిన మల్లి, గంటా ధనుంజయ, సిటీ కేబుల్ సునీల్, దుర్గి కోవూరు శీను, కోట యోహాను, సుమన్ టీవీ శివ, ఐ న్యూస్ రాజా, ప్రజానాడి శ్రీను, ఎస్ఎం సుభాని, చిన్న నాయక్, పాశం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



## చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్ అవిష్కరణ



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఆగస్టు 17)
జన విజ్ఞాన వేదిక ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలు 2026 లో భాగంగా చెకుముకి టాలెంట్ టెస్ట్ పాఠశాల స్థాయిలో ఆగస్టు27వ తేదీన, మండల స్థాయిలో సెప్టెంబర్11, జిల్లాస్థాయిలో సెప్టెంబరు 27వ తేదీన జిల్లాలో విజయం సాధించిన జట్టుకు రాష్ట్రస్థాయిలో నవంబర్1,2,3, తేదీలలో జరుపబడునని జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షులు మరియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. నరసింహారావు తెలియజేశారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు మరియు మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్ర రామారావు మరియు ప్రధాన ఉపాధ్యాయులు కే. శ్రీనివాసరెడ్డి చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్ ను స్థానిక చిన్నగంజాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులు, జన విజ్ఞాన వేదిక మండల ప్రధాన కార్యదర్శి సి. హెచ్. సుబ్బారావు, ఉపాధ్యాయులు కోటిరెడ్డి, శ్రీదేవి , శ్రీలక్ష్మి, రాము, మేరీ, తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ పెన్షన్ ఫోరం కమిటీలో 4వ జోన్ కన్వీనర్‌గా డి వీరాంజనేయులు ఏకగ్రీవం ఎన్నిక



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 17)
యుటిఎఫ్ రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో రిటైర్డ్ అయిన తర్వాత యుటిఎఫ్ కార్యకర్తలను నాయకులను యుటిఎఫ్ సంఘం తోనే కలిసి పనిచేయటానికి అదేవిధంగా రిటైర్డ్ ఉపాధ్యాయుల సమస్యలను, పీఆర్సీ, డిఏలు, హెల్త్ కార్డు, ఫ్యామిలీ పెన్షన్స్, కారుణ్య నియమాకాలు, ఇన్కమ్ టాక్స్ మొదలుగు వాటి సమస్యల మీద కలిసి పోరాటం చేయడానికి యుటిఎఫ్ రాష్ట్ర సంఘం యుటిఎఫ్ పెన్షన్ ఫోరంను విజయవాడలో మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రం నందు రాష్ట్ర పెన్షన్ ఫోరం అడక్ హాక్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రాష్ట్ర ఆడహాక్ కమిటీలో ప్రకాశం జిల్లా నుంచి డి వీరాంజనేయులును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పెన్షన్ ఫోరం నాల్గవ జోన్ కన్వీనర్‌గా ఎన్నుకోవడం జరిగింది. వీరికి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి ఎస్ రవి, యుటిఎఫ్ ప్రకాశంజిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కిలారి వెంకటేశ్వర్లు, షేక్ అబ్దుల్ హై, జిల్లా సహా వెంకట్రావు ఎన్ చిన్న స్వామి, జిల్లా సహా అధ్యక్షురాలు జి ఉమామహేశ్వరి, అభినందనలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి క్రీడలకు కరేడు విద్యార్థులు ఎంపిక



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 17)
ఈ నెల 16వ తేదీన ప్రకాశం జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేవూరు నందు జరిగిన సబ్ జూనియర్ బాయ్స్ అండ్ గర్ల్స్ సెలక్షన్స్ నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కరేడు విద్యార్థులతో పాటు జి హృదయ సందేశ్, కె నిహాల్, ఎస్ హర్షితలు ముగ్గురు ఎంపికయ్యారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు,పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ బాలేశ్వర రావు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందించారు. సదరు ఎంపిక కాబడిన విద్యార్థులు సెప్టెంబర్11, 12వ తేదీల్లో మార్కాపురంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల పిడి శ్రీనివాసులు తెలిపారు.

## పీజీఆర్ఎస్ కు ముడు అర్జీలు

(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఆగస్టు 17)
మండలంలోని రెవెన్యూ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం



నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ జె ప్రభాకరరావు మండలంలోని వివిధ గ్రామల నుంచి వచ్చిన ప్రజలు నుండి సర్వే నిమిత్తం ముడు ఆర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జె ప్రభాకరరావు, జేఎస్‌డబ్ల్యుఎస్ శ్రీనివాసరావు, ఎపిఎం జి పెద్ద సుబ్బారావు, ఎపిఓ లక్ష్మీకుమారి తదితరులు పాల్గొన్నారు.

# హోమియో వైద్య సేవల పై అవగాహన అవసరం

## డాక్టర్ దాసరి చంద్రశేఖర్



(షణ్ముఖ వెలుగు, పర్చూరు, ఆగస్టు 17)
సోమవారం ఉదయం ఉప్పుటూరు ప్రభుత్వ హోమియో వైద్యాధికారి మరియు బాపట్ల జిల్లా ఆటిజం సెంటర్ ఆయుష్ సెల్ నోడల్ అధికారి డాక్టర్ దాసరి చంద్రశేఖర్ ఉప్పుటూరు పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామస్తులకు, రోగులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ దాసరి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉప్పుటూరు ప్రభుత్వ హోమియో వైద్యశాల నందు అన్ని రకాల దీర్ఘకాలిక మరియు తరుణ వ్యాధులకు అత్యుత్తమమైన ప్రభుత్వ హోమియో వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, వీటిలో ముఖ్యంగా షుగర్, బీపీ, థైరాయిడ్, ఊబకాయం వంటి అన్ని రకాల జీవనశైలి సమస్యలు, అలాగే చిన్న పిల్లలో ఎదుగుదల లోపాలు, బుద్ధిమాంధ్యం, అతిగా ప్రవర్తించడం (ఏడిహెచ్‌డి), ఆటిజం (ఏఎస్‌డి), మట్టి, బలపం, బియ్యం తినడం, మాటలు, నడక, పళ్ళు ఆలస్యంగా రావటం, నిద్రలో పక్క తడపటం, మతిమరుపు, పాలు పడక పోవటం, అజీర్తి, వాంతులు, విరోచనాలు, మలబద్దకం, మొలలు, ఆస్తమా, నిమ్ము, జలుబు, జ్వరం, ఎలర్జీలు, ఎడినాయిడ్స్, టాన్సిల్స్ వంటి వివిధ రకాల చిన్నపిల్లల వ్యాధులకు, మెదడు, నరాల సంబంధిత వ్యాధులైన పార్కిన్సోనిజం, ఫిట్స్, ఆల్జీమర్స్, మైగ్రేన్ తలనొప్పి, చెవి ముక్కు గొంతు సమస్యలకు, కళ్ళకలక, కంట్లో శుక్లాలు, ఉబ్బసం, నెమ్ము, సిఓపిడి, ఎంఫైసీమ వంటి ఊపిరితిత్తుల సమస్యలు, గుండె కండ పెరగడం, గుండె కవాటాల సమస్యలు, గ్యాస్ట్రైటిస్, జిఈఆర్‌డి, గ్యాస్ట్రి అల్సర్, ఇరిటేబుల్ బోవెల్ సిండ్రోమ్, పైల్స్, ఫిషర్స్, ఫిస్టులా వంటి జీర్ణ వ్యవస్థ సమస్యలకు, స్త్రీ పురుషుల్లో వచ్చే అన్ని రకాల లైంగిక, గర్భధారణ సమస్యలకు, ఆస్టియో ఆర్థరైటిస్, రుమటాయిడ్ ఆర్థరైటిస్, గౌట్, సర్వైకల్ స్పాండిలోసిస్, లాంబార్ స్పాండైలోసిస్, ఫ్రోజెన్ షోల్డర్, లాంబార్ డిస్క్ ప్రొలాప్స్ వంటి అన్ని రకాల కీళ్ల సమస్యలకు, కామెర్లు, గాల్బ్లాడర్ స్టోన్స్, కిడ్నీలో రాళ్లు, యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్, చర్మవ్యాధులైన సోరి యాసిస్, ఎగ్జిమా, తామర, బొల్లి మచ్చలతో పాటు ఎక్కడా తగ్గని మొండి వ్యాధులకు అత్యుత్తమైన ప్రభుత్వ హోమియో వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రస్తుతం ఉప్పుటూరులో రోజుకు కనీసం 30 మంది రోగులు వివిధ ప్రాంతాల నుండి వస్తున్నారని, మేము ముందు వచ్చామంటే మేము ముందు వచ్చాము అని గొడవలు పడుతున్నారని, హోమియోపతి వైద్య విధానంలో చక్కని వైద్య సేవ అందించాలంటే రోగితో వైద్యుడు కనీసం ఒక అరగంటైనా మాట్లాడి కేసు టేకింగ్ అనే విధానం ద్వారా రోగి యొక్క పుట్టుపూర్వోత్తరాలను పూర్తిగా పరిశీలించాలన్నారు. అప్పుడే సంపూర్ణ ఆరోగ్యం అందించడం సాధ్యమవుతుందని, పెరిగిన రోగుల రద్దీ, వసతుల లేమి కారణంగా రోగి యొక్క సంపూర్ణ సమాచారాన్ని సేకరించలేకపోతున్నానని, కావున మెరుగైన వైద్య సేవలు పొందాలంటే, రోగులందరూ ఓపికతో వేచి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యశాలకు వచ్చిన రోగులు, స్వచ్ఛంద సేవకురాలు కే నాగరాజా, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ అర్జీలను గడువులోగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ పి రాజాబాబు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 17)
పిజిఆర్ఎస్ అర్జీలను గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక పిజిఆర్ఎస్ కార్యక్రమం సోమవారం స్థానిక ప్రకాశం భవనంలోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు వినతి పత్రాల ద్వారా తమ సమస్యలను కలెక్టర్‌కు విన్నవించారు. 59 అర్జీలు నమోదు అయ్యాయి. తన పరిధిలో ఉన్న వాటికి ఆయన అక్కడికక్కడే పరిష్కార మార్గం చూపారు. కొన్నిటిని పరిశీలన, మరికొన్నిటిని విచారించాలని సంబంధిత శాఖల అధికారులను ఆయన ఆదేశించారు. పిజిఆర్ఎస్ లో నమోదైన అర్జీలు పెండింగ్‌లో లేకుండా చూసుకోవాలన్నారు. బాధితులకు మేలు చేయడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ కల్పనా కుమారి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరమణ, ప్రత్యేక కలెక్టర్ మాధురి, బిసి కార్పొరేషన్ ఈడీ ఎం వెంకటేశ్వరరావు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ప్రత్యేక పీజీఆర్ఎస్ నిర్వహించాలని

### జేసీకి వినతి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఆగస్టు 17)
మార్కాపురం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పులి వెంకటేశ్వర్లును నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి ప్రతినిధులు కలిసి వినతిపత్రం సమర్పించారు. మార్కాపురం పరిధిలో దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం నెలకు ఒక రోజు ప్రత్యేకంగా పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని సమితి జిల్లా అధ్యక్షుడు ముల్లా మదర్ వలి కోరారు. పొరుగున ఉన్న బాపట్ల జిల్లాలో ప్రతి నెల 4వ బుధవారం, అలాగే గుంటూరు, పల్నాడు జిల్లాల్లో 4వ శనివారం దివ్యాంగుల కోసం ప్రత్యేక పీజీఆర్ఎస్ నిర్వహిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ప్రతి సోమవారం జరిగే సాధారణ ఫిర్యాదుల వేదికలో తీవ్ర రద్దీ ఉండటంతో దివ్యాంగులు వినతులు సమర్పించడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జేసీ దృష్టికి తీసుకెళ్లారు. దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం వారి కోసం ప్రత్యేకంగా ఒక రోజు కేటాయించి ఫిర్యాదులు స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు. జేసీని కలిసిన వారిలో సేవా సమితి నాయకులు మందుల కృష్ణ, సయ్యద్ సుభాని తదితరులు ఉన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com